నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
ఆదివారం | జనవరి 28, 2024 | www.navatelangana.com

మేడారం జాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



మేడారం మహాజాతర పోస్టర్‌ను సచివాలయంలో శని వారం సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, మేడారం పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రజావాణి వినతులను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-వరంగల్



ప్రత్యేక ప్రజావాణి వినతులను వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య ఆదేశాల మేరకు శనివారం దివ్యాంగులకు, వయోవద్దు లకు ప్రత్యేక ప్రజవాణి నిర్వహించారు. ఈ ప్రజా వాణిలో అడిషనల్ కలెక్టర్ అశ్వినితానాజీవాఖడే దివ్యాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం దరఖాస్తు లు (17) రాగా అందులో 3 డీఆర్డీఓ,4-పౌర సరఫరాలు, 4 సంక్షేమ శాఖ, 1ఈడీఎం ,1యువజన శాఖ,1 ఎంజీఎం సూపరిం టెండెంట్, 1 నల్లబెల్లి తహసీల్దార్,1ఉపాధిశాఖ, 1కలెక్టరేట్ లకు సంబందించనవి ఉన్నాయి. వాటిని అయా శాఖలకు ఎండార్స్ చేస్తూ త్వరిత గతిన పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధి కారి శారద, డీఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, అధికారులు ఉన్నారు.

పార్లమెంట్ టికెట్ వేటలో ఆశావహులు.. తెరపైకి కొత్త అభ్యర్థులు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్‌జిల్లాలోని వరంగల్, మహబూ బాబాద్ పార్లమెంటు నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌పార్టీ టికెట్ కోసం పాత అభ్యర్థుల కంటే కొత్త అభ్యర్థులుపెద్దసంఖ్యలో 'క్యూ' కడుతున్నారు. ఉన్నతాధికారులు సైతం పార్టీ టికెట్‌నాశిస్తుండడం గమనార్హం. పాత అభ్యర్థుల కంటే కొత్త అభ్యర్థులే తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుండడం చర్చనీయాంశంగా మారింది. వరంగల్, మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గాల్లో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించింది. బిఆర్ఎస్ ఈ రెండు నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గాన్ని మాత్రమే నిలబెట్టుకుంది. దీంతో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం పోటీ పతాకస్థాయిలో వుంది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్ (ఎస్సీ), మహబూబాబాద్ (ఎస్టీ) పార్లమెంటు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ బలంగా వుంది. తాజా శాసనసభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, పాలకుర్తి, పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. ఈ పార్లమెంటు నియోజకవర్గంలోని కేవలం స్టేషన్‌ఘన్‌పూర్ (ఎస్సీ)నియోజకవర్గంలో మాత్రమే బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆరు నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులే విజయం సాధించడంతో ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఢోకాలేదన్న పరిస్థితి నెలకొంది. ఇదిలావుంటే మహబూబాబాద్ నియోజకవర్గంలో 6 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. మహబూబాబాద్ (ఎస్టీ), డోర్నకల్ (ఎస్టీ) నర్సంపేట, ములుగు (ఎస్టీ), పినపాక (ఎస్టీ), ఇల్లందు (ఎస్టీ) నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా గెలిచారు. కేవలం భద్రాచలం (ఎస్టీ) నియోజకవర్గంలో మాత్రమే బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రావు ఎమ్మెల్యేగా గెలిచారు. దీంతో ఈ నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ పార్టీ బలంగా వుంది. దీంతో ఈ రెండు పార్లమెంటు నియోజకవర్గాల కాంగ్రెస్ టికెట్‌లకు డిమాండ్ తీవ్రంగా వుంది.

ఆశావహుల పోటాపోటీ..

వరంగల్, మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గాల కాంగ్రెస్ టికెట్‌ల కోసం ఆశావహులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌కోసం కాంగ్రెస్ నేతలు మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, నమిండ్ల శ్రీనివాస్, సింగాపురం ఇందిరలతోపాటు కొత్త అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పోటీపడుతున్నారు. మాజీజడ్పీటిసి సభ్యులు హెచ్చు మహేందర్, ఆనంద్, పెరుమాండ్ల రామక్రిష్ణ, పులి అనిల్ తదితరులు పార్టీ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. వీరే కాకుండా జిల్లా రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న హరికోట్ల రవితోపాటు మరికొందరు ఉన్నతాధికారులు సైతం కాంగ్రెస్ టికెట్‌నాశిస్తున్నారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ టికెట్ కోసం మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్, బెల్లయ్యనాయక్, నెహ్రూనాయక్, భూపాల్ నాయక్‌లతోపాటు మరికొంత మంది ఉన్నతాధికారులు ఇక్కడ కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు.

కొత్త అభ్యర్థుల హడావుడి

పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తుండడంతో వరంగల్, మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ టికెట్‌ల కోసం కొత్త అభ్యర్థులు తీవ్రంగా ప్రయత్నిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. మరికొంత మంది ఉన్నతాధికారులు రాజధానితోపాటు హైకమాండ్‌స్థాయిలో పార్టీ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది. పార్టీ హైకమాండ్ ఆదేశిస్తే ఉద్యోగానికి రాజీనామా చేసి ఎన్నికల బరిలోకి దిగడానికి సిద్ధంగా వున్నట్లు సమాచారం. దీంతో పాత అభ్యర్థుల కంటే కొత్త అభ్యర్థుల హడావుడే అధికంగా వుంది.

వరంగల్‌పై సిపిఐ నజర్

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి సిపిఐ ఆసక్తిని ప్రదర్శిస్తుంది. కాంగ్రెస్ పొత్తుతో శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి కొత్తగూడెం నియోజకవర్గంలో తన అభ్యర్థిని గెలిపించుకున్న సిపిఐ పార్లమెంటు ఎన్నికల్లోనూ వరంగల్ ఎంపి సీటును అడుగుతున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్, ఈ సీటును సిపిఐకి వదిలేస్తే స్థానికంగా పార్టీతో సంబంధాలున్న సీనియర్ జర్నలిస్ట్ బిఆర్ లెనిన్‌ను బరిలోకి దించడానికి సిద్ధంగా వున్నట్లు ప్రచారం జరుగుతుంది. కీలకమైన పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో ఎంపి సీట్లను సిపిఐకి కాంగ్రెస్ పార్టీ కేటాయిస్తుందా ? లేదా ? అన్న విషయంలో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనా పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తుండడంతో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం చేస్తూనే అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి.

పంచాయతీలకు ప్రత్యేకాధికారులు..

- జాబితా సిద్ధం.. 29న ఉత్తర్వులు..?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రామపంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ఫిబ్రవరి 1వ తేదీ నాటికి ముగియనుండడంతో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు ప్రత్యేకాధికారుల జాబితాను సైతం సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు జాబితాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. ఈ నెల 29న ప్రత్యేకాధికారుల నియామకానికి సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతుంది. తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీరాజ్ సహాయ ఇంజనీర్లు, గ్రామీణనీటి సరఫరా శాఖ (మిషన్ భగీరథ) సహాయ ఇంజనీర్లు, సమగ్ర శిశు అభివృద్ధి సేవా సంస్థ (ఐసిడిఎస్), సూపర్‌వైజర్లు, ఉద్యాన అధికారులు, ఉప తహశీల్దార్లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు, మండలపరిషత్ సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, స్కూల్ అసిస్టెంట్లను ప్రత్యేకాధికారులుగానియమించే అవకాశాలున్నాయి. ప్రత్యేకాధికారులు గ్రామపంచాయతీలను సందర్శించి రికార్డులను స్వాధీనం చేసుకొని పంచాయతీలపై అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నిర్దేశించనుంది.

బెల్టుషాపులో మద్యం స్వాధీనం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ లో శనివారం సాయంత్రం ఏఎస్ఐ యాదగిరి ఆధ్వర్యంలో అన్నారం షరీఫ్ గ్రామ శివారులోని మహ్మద్ పాష నిర్వహిస్తున్న బెల్టు షాపులో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులులేకుండా ఐడి లిక్కర్ అమ్ముతుండడంతో రూ. 31,860ల విలువైన 92 ఐబి క్వార్టర్స్, 73 రాయల్ స్టాగ్ క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా బెల్టుషాపులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రమణ,రాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని కొనాయమాకులలో మండల పరిషత్ నిధులతో మసీదువద్ద సైడ్ డ్రైనేజీ పనులు, హిందూ స్మశాన వాటిక వద్ద బోరు వేసి ట్యాంక్ కట్టే పనులను ఎంపీపీ భీమగాని సౌజన్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చాడ కొమురారెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,కో ఆప్షన్ సభ్యులు రహీం, వెంకటేష్, పీసాల రాజేశ్వరరావు, లకిడే తిరుపతి,సంతోష్,శ్రీను,వజ్ర రాజు, గుండెకారి రాజు, మనోహర్, బిక్షపతి, శంకర్, రవి, స్వామి, పంచాయితీ కార్యదర్శి సుమలత, కారోబార్ రమేష్ తదతరులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలను విడుదల చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట



పెండింగ్ లోని ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్ అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాలుగేండ్లుగా రూ.5166 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్స్ బకాయి వల్ల విద్యార్థులు అనేక రకాలుగా ఇబ్బందు ల కు గురవుతున్నారన్నారు. మారుమూల ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలలో చదువుకునే పేద విద్యార్థులకు సరైన సమయంలో ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్స్ రాకపోవడంతో విద్యార్థులు మధ్యలో చదువు మానేసే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. కిందటి ప్రభుత్వం హాయంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విద్యా వ్యవస్థను పట్టించుకుని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని లేకపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, ఎస్ ప్రవీణ్, కిషోర్, సుమన్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై కొరడా ఝులిపించిన అధికారులు

- పలు ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు



నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం ఆక్రమణలపై రెవెన్యూ, బల్దియా అధికారులు కొరడా ఝుళిపించి ఆక్రమణ కట్టడాలను తొలగించారు. ఖిలా వరంగల్ మండల రెవెన్యూ పరిధి 140 సర్వే నెంబర్ పుల్లయ్యకుంటలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ఏసీషెడ్, గోడలను రెవెన్యూ, పోలీస్ అధికారులు కూల్చివేశారు. 1వ డివిజన్ ములుగురోడ్ కాపువాడలో సిల్ట్ ఫోర్ ప్లస్ అనుమతులు పొంది నిబంధనలకు విరుద్ధంగా పెంట్ హౌజ్ , సిల్ట్‌లో ఆక్రమణలు చేసి నిర్మించిన కట్టడాలను బల్దియా టౌన్ ప్లానింగ్, డీఆర్ఎఫ్ సిబ్బంది కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన యూత్ నాయకుడు పిట్ట సుధీర్ శనివారం తన పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వీరస్వామి, పిట్ట నగేష్, అడుప మహేష్, ఈర్ల రాజేందర్, కొత్తపల్లి యాదగిరి, ఆర్మూర్ కుమార్, కస్తూరి భరత్, ఆర్మూర్ శంకర్, కొమ్ము విజయ్, బొజ్జ కిరణ్, అస్లాం, తదితరులు పాల్గొన్నారు

31న సీఐటీయూ బహిరంగసభను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జనవరి 31, ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో హనుమకొండలో నిర్వహించనున్న సీఐటీయూ అఖిలభారత వర్కింగ్ కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి అన్నిరంగాల కార్మికులకు పిలుపుని చ్చారు. శనివారం నగరంలోని జీవన్‌లాల్ కాంప్లెక్స్‌లో మధ్యాహ్నం ఆల్ షాపింగ్ మా ల్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సమావేశాల వాల్‌పోస్టర్‌ను కార్మికులతో కలిసి సారంగపాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31న వేయి స్తంభాలగుడి నుండి పబ్లిక్ గార్డెన్ వరకు భారీ ప్రదర్శన చేపట్టి బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. షాపింగ్‌మాల్స్‌ల్లో,వివిధ ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని నాలుగు లేబర్‌కోడులు, ఎంపి యాక్ట్ విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ రైతులు పండించిన పంటకు కనీసం మద్దతు ధర కల్పించడం రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకులపై నియంత్రణ తదితర ప్రధానమైన సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్త ఆందోళనకు రూపకల్పన చేయడం కోసం 2024 ఫిబ్రవరి 1 2 3,న జరుగు సీఐటీయూ జాతీయ సమావేశాలు జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వేల్పుల రాజేష్ యాదవ్, గట్టికొప్పుల శివ, వేల్పుల వీరేష్ పటేల్, ఈసం పెళ్లి కిరణ్, రాసమల్లహరీష్, గణపతి, వలుపదాసు సతీష్, జమన్ జ్యోతి ఈశ్వర్, రమేష్, కుమారస్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సంక్షేమ పథకాలు అమలు

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



నవతెలంగాణ-రాయపర్తి

కాంగ్రెస్ ప్రభుత్వంహయాంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండలం ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి/ షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండునెలలు గడవకముందే మహిళల ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలు చేయడం గర్వకారణం అన్నారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రణాళిక బద్ధంగా అనతి కాలంలోనే అమలు చేస్తారని హామీఇచ్చారు. మేము వచ్చింది ప్రజాసేవ చేయడానికే తప్ప నాయకులుగా చెలామణి కావడానికి కాదు అని వ్యాఖ్యానించారు. ప్రజా పాలనలో అమలవుతున్న ప్రతి పథకం అర్హులందరికీ అందుతాయని హామీ ఇచ్చారు. అమలవుతున్న పథకాల విషయంలో ప్రజలు దళారులను నమ్మవద్దని హితబోధ చేశారు. ఎవ్వరు లంచం అడిగిన నేరుగా తమను కలవాలని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా అన్నారు. తదుపరి రాగన్నగూడెం గ్రామంలో హైమాస్టర్ లైట్లు,క్రీడా ప్రగణం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్ నాయక్, ఎంపిఓ రామ్మోహన్, నాయబ్ తహశీల్దార్ సూర్య , సర్పంచులు గారె నర్సయ్య, గోవర్ధన్ రెడ్డి, కర్ర సరిత శ్రీనివాస్ రెడ్డి, నలమాస సారయ్య సూదులు దేవేందర్, చిన్నాల తారాశ్రీ రాజబాబు, ఎంపీటీసీలు ఐత రాంచందర్, రాధమ్మ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే రేవూరి



నవతెలంగాణ-పరకాల

ప్రజల సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పోచారం, పైడిపల్లి గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కలిసిమెలిసి ఐక్యతతో ఉన్నప్పుడు గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. రాజకీయాల కన్నా ప్రజల ఆర్థిక, సామాజిక అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్,సిడిపిల నిధుల నుంచి ఒక్కొక్క గ్రామానికి రూ.26 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనానికి వెచ్చించగా భవనాలు పూర్తి కావడంతో ప్రారంభించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చడంతో సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని అందులో ఇప్పటికే రూ. 10 లక్షలతో ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించింది విధితమే ఫిబ్రవరి నెలలో మరో రెండుపథకాలను అమలుపరచి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధి పార్టీ అని నేర్పిస్తామన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. ఆయా గ్రామాల ప్రజలు గ్రామాల అభివృద్ధికి అడ్డు అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీఇచ్చారు. రైతుల అభివృద్ధి కొరకు సబ్సిడీ యంత్రాలను అందించడంతోపాటు పండించే పంటలకు మద్దతు ధర అందించేలా చూస్తానని అన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన మొదటిసారి గ్రామాలకు రావడంతో ప్రజలు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలకడం అభినందనీయమన్నారు.

అధికారులు నిర్లక్ష్య ధోరణితో పని చేశారని ఇప్పుడు అలా చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. సమయానికి విధులకు హాజరు కావాలి, ప్రజల ఆకాంక్ష లను, ప్రజా సమస్యలను తీర్చేందుకు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని నాణ్యత లేకుండా సంబంధిత కాంట్రాక్టర్లు పనులు చేస్తే అధికారులు నిలదీయాలన్నారు. అధికారులు గత పాలకులకు, కాంట్రాక్టర్లకు తొత్తులుగా వ్యవహరిస్తూ బాధ్యతలను విస్మరిస్తే తస్మాజాగ్రత్త అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మొగిలి,ఎంపీటీసీలు ,సర్పంచులతో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కటుకూరి దేవేందర్ రెడ్డి, అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని మైలారం గ్రామంలో ఇటీవల మతి చెందిన గద్దల మల్లయ్య, జనగం లచ్చయ్య కుటుంబాలను శనివారం ఎస్ఆర్ఆర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి బాధిత కుటుంబాలకు రెండు క్వింటాల బియ్యం అందచేశారు. గ్రామంలో ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లేతకుల మహేందర్ రెడ్డి, సంధి అమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉల్లెంగుల యాదగిరి, బీరం వెంకటరెడ్డి, లేతకుల రంగారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, చిర్ర మల్లయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చెడుపాక యాకయ్య, తీన్మార్ మల్లన్న టీమ్ మెంబర్ గాడిపెల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు

- గంధం, ఊరేగింపు, ఖవ్వాలి కార్యక్రమాలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్ యాకూబ్ షావలి బాబా దర్గాలో శనివారం నుండి ఉర్సు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు యాకూబ్ షావలి బాబా మజర్(బాబా సమాధి) తో పాటు, సోదరి మహబూబీ మా,గుంషావాలి,బోలె షావాలి, గౌసేపాక్ చిల్లాలనురోజ్ వాటర్‌తో గుసుల్ (శుభ్రం)చేయించి, ఆనవాయితీ ప్రకారం దర్గా ముతావ లీలు(ముజావర్లు)ఇంటి నుండి గంధంను డప్పు చప్పుళ్లు, ఫకీరు ల విన్యాసాల తో గ్రామ పుర వీధుల గుండా ఊరేగింపుగా తీసుకొచ్చి బాబాకు గంధం,దట్టీలు, పూల చాదర్లు సమర్పించారు.సుమారు ఈ ఊరేగింపు 3గంటల పాటు కొనసాగింది.

ప్రత్యేక పూజలు ....

మొదటి రోజు గంధం సమర్పణ కార్యక్రమంలో బాబా కు పూలు, దట్టీలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ ఆధ్వర్యంలో మామునూరు ఏసిపి సతీష్ బాబు, సిఐ శ్రీనివాస్, ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.అలాగే వక్ఫ్ బోర్డ్ అసిస్టెంట్ సెక్రెటరీ ఫరూక్,వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్ పాషా, జమిరోద్దీన్,మహబూబ్ పాషా,ఎంపీపీ లూనావత్ కమల, జెడ్పిటిసి సింగ్ లాల్,జెడ్పీ కో ఆప్షన్ సర్వర్,సర్పంచ్ యశోద, మండల కో-ఆప్షన్ షబ్బీర్, పిఏసిఎస్ చైర్మన్‌లు మనోజ్ కుమార్, దేవేందర్, సర్పంచ్‌లు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

నేడు దీపారాధన, మహా అన్నదానం ....

అన్నారం షరీఫ్ యాకూబ్ శావలి దర్గాలో ఉర్సు ఉత్సవాలను రెండో రోజుకువక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో దర్గా ముజావార్లు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. రెండోరోజు సోమవారం యాకూబ్ షావళికి ప్రత్యేక దీపారాధన కార్యక్రమాన్ని భక్తులకు కనులవిందుగా జరిపి ప్రత్యేక పూజలతో లతో దీపారాధనచేస్తారు. అనంతరం వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. పర్వతగిరి పోలీసుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు తమ సేవలు అందించి. వక్ఫ్‌బోర్డ్ అధికారులు, సిబ్బంది భక్తులకు వసతి, సదుపాయాలు కల్పించడంలో ముందుండి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు.

మూడో రోజు ఖత్ మల్ ఖురాన్ లతో ఉత్సవాలు ..

దర్గా లో ముజావర్లు, నిర్వాహకులతో కలిసి చివరి రోజు ఖత్ మల్ ఖురాన్ ఉత్సవాలు ఘనంగా జరిపించి కార్యక్రమాలను ముగింపు చేస్తారు.

కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 29న చేపడుతున్న ఛలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ పిలుపునిచ్చారు. శనివారం రాంనగర్‌లోని సీపీఎం, ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.5,700 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మూడేళ్లుగా విద్యార్థులకు ఉపకార వేతనాలు రావడం లేదని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్ విద్యార్థుల పెండింగ్ మెస్, కాస్మోటికు చార్జీలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయాలన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కారంలో నాటి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు అయినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగ సమస్యల పైన దృష్టిపెట్టి వెంటనే పరిష్కరించాలన్నారు.

ఈ సమావేశంలో ఎస్ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, మంద కార్తిక్, జస్వంత్, ప్రదీప్, చరణ్, అభిరామ్ ,సాయి, తదితరులు పాల్గొన్నారు.

559 జీవో అమలులో నిర్లక్ష్యం : జీఎంపీఎస్



నవతెలంగాణ-శాయంపేట

గొర్రెల, మేకల మేత కోసం ప్రభుత్వం కేటాయించిన జీవో నెంబర్ 559, 1016 లను ప్రభుత్వ అధికారులు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే జీవోను అమలుచేయాలని జీఎంపీఎస్ మండల నాయకులు కడారి నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని తహరాపూర్ గ్రామంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, బంజరు భూములు, పోరంబోకు భూములు, చెరువు శిఖం తుమ్మ చెట్లను గొర్రెల మేకల సహకార సంఘాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్లపైబడిన గొర్రెల కాపారులకు నెలకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10 లక్షలు బీమా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జీఎంపిఎస్ నాయకులు గడ్డీ రవి, కట్టయ్య, సాంబయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల వాకర్స్‌తో ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-సుబేదారి

హన్మకొండ ఆర్ట్స్,సైన్సు కాలేజి మైదానంలో శనివారం ఉదయం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మార్నింగ్ వాకర్స్ తో కలిసి మార్నింగ్ వాక్ చేశారు. అనంతరం వారితో కలిసి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ ఏ.నాగరాజు, ఎంపి.ఆనంద్, నాయిని లక్ష్మా రెడ్డి, డాక్టర్ పులి అనిల్ కుమార్, నాగపురి దయాకర్, సయ్యద్ అఫ్సర్, మల్లా రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

- నిట్ విశ్రాంత ఆచార్యులు లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాజీపేట

పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు ఆలోచించి కృషి చేయాలని నిట్ విశ్రాంతఆచార్యులు లక్ష్మారెడ్డి అన్నారు. జేవీవీ మండల జనరల్ సెక్రెటరీ పాల కుమారస్వామి, మహిళ విభాగం అధ్యక్షులు సమత అధ్యక్షతన శనివారం కాజీపేట ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి చెకుముకి టాలెంట్‌టెస్ట్ నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఐటి విశ్రాంత ఆచార్యులు లక్ష్మారెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజం వాస్తవాన్ని నమ్మకుండా అవాస్తవాల వైపు పయనిస్తూ సమాజ అభివద్ధిని కుంటుపరుస్తుందని, ఎప్పుడైతే సత్యాన్ని సత్యంగా, అసత్యాన్ని అసత్యంగా తెలుసుకుంటారో, సైన్సును వాస్తవంగా ఎప్పుడు నమ్ముతామో అప్పుడే అభివద్ధి దిశలో ప్రయాణిస్తామన్నారు. సైన్స్ ప్రజలు ప్రగతి కొరకు ఉపయోగపడుతుందని, పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరి ఆలోచనలు ఉండాలన్నారు. మూఢనమ్మకాల వైపు దృష్టిని పెట్టకూడదని బాలబాలికలు విద్య, విజ్ఞాన, వికాసం కొరకు ప్రతిభను చాటాలన్నారు.

సైన్స్‌పట్ల అవగాహన పెరిగినట్లయితే మూఢనమ్మకాలు ఉండవన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలకు నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టులలో ఇంగ్లీష్ మీడియం నుండి మడికొండ నందుగల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర వర్ధన్నపేట పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం, ఫాతిమా నగర్ నందు గల సెయింట్ గాబ్రియల్ హై స్కూల్ విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల నుండి శాయంపేట విద్యార్థులు ఎంపికైనట్లు, ఫిబ్రవరి మూడున స్ఫెక్ట్రా హైస్కూల్ నందు నిర్వహించే జిల్లా స్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొంటారన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకు ఉన్న విద్యార్థులు పాల్గొన్నారు.

దామెర : మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పరీక్షలో డిస్నీల్యాండ్ విద్యార్థులు సుంకరనేని ఆదిత్య పదవ తరగతి, మద్దూరి శ్రీశాంత్ 9వ తరగతి, రామంచ ఆదిత్య 8వ తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి శోభారాణి డైరెక్టర్లు రాకేష్ భాను దినేష్ చందర్ హర్షం వ్యక్తం చేశారు. మండల స్థాయిలో నిర్వహించిన పోటీలలో ఎనిమిది పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నార నీ సైన్స్ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

ఎమ్మెల్సీగా కోదండరాం ఎంపిక పట్ల హర్షం



నవతెలంగాణ-భీమదేవరపల్లి

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా తెలంగాణ ఉద్యమ నాయకులు ప్రొఫెసర్ కోదండరాం నియామకం పట్ల హుస్నాబాద్ జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాదులో ప్రొఫెసర్ కోదండరాంను నాయకులు కవ్వా లక్ష్మారెడ్డి, దేగల సారయ్య, ప్రొఫెసర్ వీరన్న నాయక్‌లు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారితోపాటు నాయకులు డాక్టర్ ఎదులాపురం తిరుపతి, చెప్పియాల ప్రకాష్, కూరపాటి నాగరాజ్, చింతకింది శ్రీనివాస్, పచ్చిమట్ల శ్రీనివాస్‌గౌడ్, పోలోజు రాజకుమార్ ఉన్నారు.

సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌ల గరంగరం

- తమను రోడ్డుపై పడేశారని ఆగ్రహం



నవతెలంగాణ-ఆత్మకూరు

సర్పంచ్‌లతో పనులు చేయించుకొని బిల్లులు ఇవ్వకుండా రోడ్లపై పడేశారని మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల సభ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పన్నులు, గ్రామీణ అభివద్ధి కార్యక్రమాలపై సమీక్ష నివేదిక ఎంపీవో చేతన్ కుమార్ రెడ్డి చదువుతుండగా అధికారులు, ప్రభుత్వం చెప్పినట్లు గ్రామాల్లో అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపట్టామని వాటి బిల్లులు ఇంతవరకు చెల్లించకపోవడం వల్ల ఆఫీసుల చుట్టూ తిరిగి వేసారి పోయామని ప్రభుత్వం తమ పదవీకాలాన్ని పొడిగించకపోగా చేసిన పనులకు నిధులు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని బిల్లులు ఇప్పించే బాధ్యత అధికారులదేనని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడే బిల్లులు కాలేదని ఇప్పుడు అధికారం కోల్పోయాక మా పరిస్థితి ఏంటని కొత్తగట్టు సర్పంచ్ బోళ్ళ నరేష్ అధికారులను ప్రశ్నించారు. మండల పరిషత్ కార్యాలయంలోని సూపరిండెంట్ నిర్లక్ష్యంతో మరొకరి ఖాతాకు చెక్‌పంపడం జరిగిందని దీనిపై అధికారులు స్పష్టతనివ్వాలని ఆయన పట్టుబట్టారు. సూపరింటెండెంట్ నిర్లక్ష్యం మూలంగా తను రెండు నెలలుగా డబ్బులురాక ఇబ్బందులు పడ్డాన్నారు. ఈ విషయంలో ఆయన తనతో దురుసుగా మాట్లాడారని సర్పంచ్ నరేష్ ఆరోపించారు. మల్కపేట సర్పంచ్‌మాడిశెట్టి వేణు గోపాల్ మాట్లాడుతూ గత మూడేళ్ల నుండి డబ్బులు రాకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తమ బిల్లులు వచ్చేలా ఉన్నతాధికారులకు నివేదికలు పంపాలని సమావేశంలో కోరారు. ఎంఈఓ రమాదేవి విద్యాశాఖ సంబంధించిన నివేదిక చదువుతుండగా పర్యవేక్షణ లేకపోవడంతో ఉపాధ్యాయులు పాఠశాలలకు సకాలంలో హాజరు కావడం లేదని ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీపీ సుమలత, జెడ్పీటీసీ కక్కర్ల రాధికలు మాట్లాడుతూ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు వచ్చేలా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కషి చేస్తామని అధైర్య పడవద్దని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఏఈ రవికుమార్, మండల వైద్యాధికారి స్పందన, పశు వైద్యాధికారి ధర్మానాయక్, ఏపీవో రాజిరెడ్డి, ఇరిగేషన్ ఏఈ జ్యోతి రాణి, ఆర్ఐ రవీంద్రరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ పరీక్షల్లో జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేవిధంగా కషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ జిల్లాలోని వివిధ మండలాల్లోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పదో తరగతి పరీక్షల్లో విద్యార్థుల అభ్యసన స్థాయిలను మరింత మెరుగుపర్చడం అనే అంశం పై సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల సంఖ్య, అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థుల మార్కుల ప్రగతి ఎలా ఉందనే వివరాలతో పాటు వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులను ఏవిధంగా సన్నద్ధం చేస్తున్నారనే వివరాలను ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఏసబ్జెక్టుల్లో వెనకబడి ఉన్నారో గుర్తించి వారిని ఏవిధంగా సిద్ధం చేస్తున్నారనే అంశాలపై చర్చించారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించడానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. పదో తరగతి విద్యార్థులకు రివిజన్ క్లాసులను నిర్వహించి వార్షిక పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు విద్యార్థుల అటెండెన్స్‌ను పర్యవేక్షించాలని హెచ్ఎంలకు సూచించారు. గతంలో కంటే ఈసారి పదోతరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డీఈవో అబ్దుల్‌హై, జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ కళా క్షేత్రం పనులపై ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష

హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళా క్షేత్రం పనులపై కుడా అధికారులు, నిర్మాణ పనులు చేపడుతున్న ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం శనివారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా కాళోజీ కళా క్షేత్రంలో నిర్మిస్తున్న ఆడిటోరియం, హాల్, ఇతర భవన నిర్మాణం, అందుకు సంబంధించిన ఏర్పాట్లు ఎంతవరకు వచ్చాయనే అంశాలతో పాటు గడువులోగా నిర్మాణ పనులు పూర్తి చేయడంపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, కుడా అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఇటీవల కాళోజీ కళాక్షేత్రం పనులను జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సమీక్షా సమావేశంలో కుడా పివో అజిత్‌రెడ్డి, ఈఈ భీంరావు, నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సీఐటీయూ జాతీయ సమావేశాల పోస్టర్ విడుదల

- జనవరి 31న బహిరంగ సభ
- ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో జాతీయ సమావేశాలు
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సీఐటీయూ జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు జనవరి 31 నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు హనుమకొండలో జరుగుతున్నాయని జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ సమావేశాల పోస్టర్‌ను కాకతీయ యూనివర్సిటీలో జే.వెంకటేష్, జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, జిల్లా ఆఫీసు బేరర్స్ గాదె ప్రభాకర్ రెడ్డి, మెట్టు రవి, బొట్ల చక్రపాణి, వేల్పుల సారంగపాణి, పుల్ల అశోక్, ఎస్.రజితలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జె.వెంకటేష్ మాట్లాడుతూ కనీస వేతనం రూ.20వేలు నిర్ణయించాలన్నారు. కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. నాలుగు లేబర్ కోడులు, ఎంవియాక్ట్, విద్యుత్తు సవరణ చట్టాలను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించడం, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం, ఉపాధిహామీ పథకాన్ని బలోపేతం చేయడం, ధరల నియంత్రణ తదితర ప్రధాన సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్త ఆందోళనలకు రూపకల్పన చేయడం కోసం ఈ జాతీయ సమావేశాలలో హనుమకొండ వేదిక కాబోతుందన్నారు. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి హామీ ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకం స్కీమును విస్తరించి 200రోజుల పని దినాలకు రోజుకు రూ.600ల కనీస వేతనం ఇవ్వాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ప్రభుత్వ రంగసంస్థల్లో ఖాళీలను భర్తీ చేయాలని వెంకటేష్ డిమాండ్ చేశారు.

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ జాతీయ సమావేశాల సందర్భంగా జనవరి 31వ తేదీన వేయి స్తంభాల గుడి నుండి పబ్లిక్ గార్డెన్ వరకి కార్మిక మహా ప్రదర్శన ఉంటుందని తెలిపారు. అనంతరం పబ్లిక్‌గార్డెన్‌లో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్‌లు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. ఉద్యోగులు,కార్మికులు జయప్రదం చేయాలని జిల్లా కార్మిక వర్గాన్ని కోరారు.

కల్వకుంట్ల కుటుంబ పాలనలో తీవ్రఅన్యాయం

- ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కల్వకుంట్ల కుటుంబ పాలనలో రాష్ట్రంలోని అన్నిరంగాల వారికి తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ ఉద్యమకారుల హనుమకొండ జాక్ నేత ప్రొఫెసర్ కూరపాటి వెంకట్‌నారాయణ విమర్శించారు. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు డాక్టర్ అనిస్ సిద్ధికి అధ్యక్షతన ములుగు రోడ్ జంక్షన్ లో ముస్లిం కమ్యూనిటీ సెంటర్‌లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబ పాలనలో విధ్వంసం జరిగిన తెలంగాణను రక్షించుకునేందుకు కషిచేసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వ ఏర్పాటులో ఉద్యమకారుల పాత్ర కీలకమైనదన్నారు. దోపిడిదారులు మళ్ళీ తలెత్తుకొని తిరుగుతూ నూతన ప్రభుత్వం పై అవాకులు చవాకులు పేలడం మొదలుపెట్టారని దుష్టశక్తుల పట్ల అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రజల చేత తిరస్కరించబడిన పార్టీ నాయకులు కొంతకాలం మాట్లాడకుండా నూతన ప్రభుత్వాన్ని విమర్శించకుండా ఉంటే బాగుంటుందని పితావు పలికారు. ఉద్యమకారులను గుర్తిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన స్వాగతిస్తున్నామని వారిని అభినందించారు. వివిధ శ్రేణుల ఉద్యమకారులను సముచితంగా గుర్తించాలని నూతన ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. రాష్ట్ర మంతటా ఉద్యమకారులపై ఇంకా మిగిలి ఉన్న కేసులను ఉపసంహరించాలని సభా తీర్మానించింది.

ఈ సభలో అధ్యక్షుడు డాక్టర్ అని సిద్ధికి తోపాటు ఆర్ఎస్ సూరి, ఆర్టీసీ జాక్ కుమారస్వామి, సోమరామ మూర్తి, పుల్లూరు సుధాకర్, గాయకుడు బుల్లెట్ వెంకన్న, రైల్వే ఎంప్లాయ్ జాబ్ నర్సింగరావు, మహిళా నాయకురాలు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

గెలుపు,ఓటములను సమానంగా స్వీకరించాలి : సీఐ



నవతెలంగాణ కాజీపేట

విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి గెలుపు కొరకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని మడికొండ సిఐ వేణు అన్నారు, హనుమకొండ డిస్ట్రిక్ అండ్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ హెడుప్స ఆధ్వర్యంలో కాజీపేటలోని తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాలలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా అధ్యక్షులు వర్ధమాను జనార్ధన్ అధ్యక్షతన రెండు రోజులపాటు నిర్వహిస్తుండగా శనివారం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడికొండ సిఐ వేణు, తాళ్ల పద్మావతి విద్యాసంస్థల అధినేత తాళ్ల మల్లేశం, బన్సల్ క్లాసెస్ జూనియర్ కాలేజీ అధినేత వెంకటరమణ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ వేణు మాట్లాడుతూ హెడుప్స నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీటిలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులు గెలుపుఓటములను సమానంగా స్వీకరించాలని, గెలుపుకొరకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్‌తాళ్ల మల్లేశం, హెడుప్స ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి శంకర్, స్పోర్ట్స్ కన్వీనర్ వెంకట్ రెడ్డి, షణ్ముఖ చారి, తాళ్ల వంశీ, బుచ్చిబాబు, శ్రీనివాసరెడ్డి, రాజేశ్వరరావు, సంతోష్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సతీష్ కుమార్, సంపత్ రెడ్డి, నవీన్ రెడ్డి,రామారావు, వెంకటేశ్వరరావు, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-పరకాల

విద్యార్థులకు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యమైనదిగా అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కళ్యాణ్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక గర్ల్స్ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం, తాగునీరు సక్రమంగా అందించడం లేదని అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమంలో నాణ్యమైన కూరగాయలతో భోజనం అందించకపోవడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇప్పటికైనా నాణ్యమైన భోజనం అందించకుంటే అదే విధంగా విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పించే విధంగా చొరవ చూపకుంటే రాష్ట్రవ్యాప్తంగా రాబోయేరోజుల్లో ఆందోళ కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మడికొండ ప్రశాంత్ , సందీప్, పవన్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గణితఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గణిత ప్రతిభ పరీక్ష



నవతెలంగాణ-హన్మకొండ

భారతీయ ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి మండల టాపర్స్ విద్యార్థులకు గణిత ప్రతిభా పరీక్ష జిల్లా స్థాయిలో శనివారం రీజినల్ సైన్స్ సెంటర్, వరంగల్ యందు నిర్వహించడం జరిగింది .ప్రభుత్వ జిల్లా పరిషత్, కేజీబీవీ మోడల్ స్కూల్స్ మరియు అన్ని రకాల గురుకుల విద్యాలయాలకు తెలుగు, ఇంగ్లీష్ మీడియంల నుండి మూడు విభాగాలుగా విభజించడమైనది. ఉదయం 10 లకు జరిగిన ఆరంభ కార్యక్రమంలో జిల్లా అధికారులు అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎ.శ్రీనివాస్, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ శ్రీమతి బి రాధ, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసస్వామి ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌కు పూలమాల అలంకరణతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. గణిత ప్రతిభ పరీక్ష పత్రాల ప్యాకెట్ ఓపెన్ చేసి. పరీక్ష ఉద్దేశాన్ని విద్యార్థులకు వివరించారు. తెలుగు మీడియం నుండి 28, ప్రభుత్వ జడ్పీ స్కూల్ నుండి 40 గురుకులాల నుండి 40 విద్యార్థులు మండలము నుండి గెలుపొంది జిల్లాస్థాయిలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులు డాక్టర్ అడ్లూరి నరసింహమూర్తి, రిటైర్డ్ డీఈవో రామేశ్వరరావులు గణితంలో మెలకువలను, నిత్యజీవితంలో గణిత పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తవుటం భాస్కర్,జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్పల్లి మహేష్, జిల్లాఆర్థిక కార్యదర్శి పుల్లూరు మల్లికార్జున్, ఉపాధ్యక్షులు రఘురాం, రాష్ట్ర కౌన్సిలర్లు కంది శ్రీనివాస్ రెడ్డి,కందగట్ల సురేష్, అబ్దుల్ కలాం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆనంద్ గారు, బింగి కష్ణమూర్తి గారు వివిధ మండల బాధ్యులు రమణారెడ్డి మధు వెంకటేశ్వర్లు గిరిధరాచారి నవీన్ కుమార్ సురేందర్ ఎల్లయ్య శ్రీదేవి కవిత మహిపాల్ రెడ్డి నవనీత్ కుమార్ కిరణ్మయి మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు, విజేతలకు సర్టిఫికెట్లు క్యాష్ అవార్డు, మేమంటూ, మెడల్ అందజేస్తూ 31 తారీకు నిజామాబాదులో తెలంగాణ యూనివర్సిటీలో జరుగు రాష్ట్ర పోటీకి నిబంధనలు వివరించారు.

హౌజుబుజుర్గులో మహిళ అదృశ్యం



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని హౌజుబుజుర్గు గ్రామానికి చెందిన దుప్పటి ఎల్లమ్మ (44) అదృశ్యమైనట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. ఈనెల 23న ఇంటి నుండి వెళ్లిపోయిందని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గాలింపు చేపట్టామని తెలిపారు. ఆచూకి తెలిసిన వారు సీఐ 8712685225, ఎస్ఐ 8712685252 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు.

ఆగ్రంపహాడ్‌లో స్టీల్ రెయిలింగ్ పనులు ప్రారంభం



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరలో పలు అభివృద్ధి పనుల్లో భాగంగా వీఐపీ క్యూ లైన్లు స్టీల్ రైలింగ్ పనులు ప్రారంభమయ్యాయి. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి, మర్రి రెడ్డి తొలుత మన దేవతలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల దర్శనం కోసం ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అభ్యర్థన మేరకు స్టీల్ రైలింగ్ పనులను తమ సొంత ఖర్చులతో ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతర కార్యనిర్వహణాధికారి శేషగిరి, డిఈ, ఏఈ, శ్రీనివాస్, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ వృద్ధురాలు మృతి



నవతెలంగాణ-ఆత్మకూరు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలు చికిత్సపొందుతూ మృతిచెందినట్లు ఎస్సై ప్రసాద్ శనివారం తెలిపారు. ఈనెల 25న రాత్రి 7 గంటలకు మండల కేంద్రంలో సెయింట్ థెరిస్సా హైస్కూల్ ముందు వృద్ధురాలు తీవ్ర గాయాలు కాగా ఎంజిఎంలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది వివరాలు తెలిసిన వారు 8712685225, 8712685252 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జనగామ
ఆదివారం | జనవరి 28, 2024 | www.navatelangana.com

విద్యార్థులకు బుక్స్, పెన్నులు ఎగ్జామ్స్ ప్యాడ్ల పంపిణీ



నవతెలంగాణ-నర్మెట్ట

మూల కృష్ణ మూర్తి గౌడ్ జ్ఞాపకర్థం వారి కుమారుడు మూల కిరణ్ గ్రామ పాఠశాల విద్యార్థులు, అంగన్‌వాడీ విద్యార్థులకు బుక్స్, పెన్నులు, ఎగ్జామ్స్ ప్యాడ్లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పగడాల విజయ నర్సయ్య, క్రాంతి యువజన సంఘం అధ్యక్షులు మొగిలి నవీన్, రెడ్డబోయిన రాజు, యాట క్రాంతి కుమార్, ఇట్టబోయిన రాజు, మొగిలి శ్రీకాంత్, ఎల్లబోయిన నరేష్, శనిగరం నరేష్,కాల్వ శ్రీకాంత్, విశ్వనాధుల హరి, పన్నీరు అరవింద్,ఎదునూరి అజయ్, మాచర్ల రజిని కాంత్, గుండ్లపల్లి అభిషేక్, రాయరాపు భాను, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తీగారం గ్రామంలోని మండల ప్రాథమిక పరిషత్ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ డాక్టర్ కడియం కావ్య నోట్‌బుక్స్, పెన్నులను అందజేశారు. అనంతరం డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కడియం ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది విద్యార్థులకు వారి పై చదువుల కోసం చేయూతను అందిస్తూ మరికొంత మంది మానసిక వికలాంగులకు, అనాథ పిల్లలకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. తీగారం పాఠశాల మన ఊరు మనబడి కార్యక్రమంలో పైలట్ ప్రాజెక్టుగా అన్ని పనులను పూర్తి చేసుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోనె జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ గోనె సంధ్యారాణి రాజేష్, విద్యా కమిటీ చైర్మన్ ఎల్మకంటి నాగరాజు, పాఠశాల హెడ్ మాస్టర్ జి.శ్రీనివాస్, పి. మహేందర్, గ్రామంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటరు నమోదు చేసుకోవాలి

- డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలోని పట్టభద్రుల ఎన్నికల కోసం అర్హులైన వారంతా ఫిబ్రవరి 6వ లోపు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇంతకుముందు ఓటు వేసిన వారైనా తిరిగి దరఖాస్తు చేసుకోవాలని జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన వారికి అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఓటు నమోదుపై ఏలాంటి ఇబ్బందులు, సందేహాలు ఉన్నా డిసిసి కార్యాలయంలో, అన్ని మండల కేంద్రాల్లో కాంగ్రెస్ కార్యాలయాల్లో స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేస్తున్నామని, వారికి సహాయంగా మండల నాయకులు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉంటారని తెలిపారు. ఫామ్ 18 దరఖాస్తు పొందుపరచవలసిన ధృవీకరణ పత్రములు ఓటరు కార్డు, రెండు కలర్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, టెన్త్ మేమో జిరాక్స్, డిప్లమో/డిగ్రీ మెమో, పట్టా ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రము తదితర ధ్రువీకరణ పత్రాలపై గెజిటెడ్ అధికారితో సంతకం చేయించి ఆన్లైన్లో, ఆఫ్లైన్లోకానీ దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.



జీఎంపీఎస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గొర్రెలు, మేకల పెంపకదార్ల సంఘం క్యాలెండర్, డైరీని జనగామ సిఐ ఎల్లబోయిన శ్రీనివాస్ యాదవ్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మోటె దేవేందర్, జిల్లా కార్యదర్శి సాదం రమేష్‌లు మాట్లాడుతూ గొల్లకురుమల సమస్యలపై జీఎంపీఎస్ ఎల్లప్పుడూ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండా వెంకటయ్య, సహాయ కార్యదర్శి కన్నెబోయిన బాల్ రాజు, జనగామ టౌన్ అధ్యక్షుడు ఉలిగిళ్ళ చంద్రయ్య, దేవరుప్పుల మండలాధ్యక్షుడు భూమండ్ల కుమారస్వామి, రఘునాథపల్లి మండల ఉపాధ్యక్షుడు చీరబోయిన ప్రభాకర్, కేమిడి మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండా వెంకటయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కన్నెబోయిన బాల్‌రాజు, జనగామ టౌన్ అధ్యక్షుడు ఉలిగిళ్ళ చంద్రయ్య, దేవరుప్పుల మండలాధ్యక్షుడు భూమండ్ల కుమారస్వామి,రఘునాథపల్లి మండల ఉపాధ్యక్షుడు చీరబోయిన ప్రభాకర్, కేమిడి మహేష్ పాల్గొన్నారు.



విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని కునూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డాక్టర్ లలిత్ మోహన్, వారి కుటుంబ సభ్యులు పాఠశాలలోని ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులందరికీ 40వేల రూపాయల విలువ గల స్పోర్ట్స్ దుస్తులపై బి హానెస్ట్ అండ్ వర్క్ హార్డ్ అనే కొటేషన్ ముద్రించి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాయితీగా ఉంటూ పిల్లలు కష్టపడి చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, మన మొదటి గురువు తల్లిని, తండ్రిని గురువును నిత్యం పూజించాలని, వారు చూపించిన దారిలో నడుచుకుంటూ మీ యొక్క భవిష్యత్తును తీర్చుదిద్దుకోవాలని తెలియజేశారు. జనగామ ఏఎంఓ శ్రీనివాస్, మండల నోడల్ ఆఫీసర్ ఎండి పర్వేజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మీ మాటలను గుర్తుంచుకొని మంచి భవిష్యత్తు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య, సురేష్ రెడ్డి,శ్రీనివాస్, రామానుజం పాల్గొన్నారు.

చెకుముకి పరీక్షలతో శాస్త్రీయ విజ్ఞానం

- జనవిజ్ఞాన వేదిక జిల్లా పరిశీలకులు మంగు జయప్రకాష్



నవతెలంగాణ-జఫర్‌గడ్

చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షల వలన విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పెరుగుతుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా పరిశీలకులు మంగు జయప్రకాష్ అన్నారు.జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ కోరుకొప్పుల రాజు ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలకు మండలంలోని పది పాఠశాలల నుండి పాఠశాల స్థాయిలో విజేతలైన ముప్పై మంది విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జయప్రకాష్ మాట్లాడారు. చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షల వలన విద్యార్థుల్లో తార్కిక ఆలోచన అలవడుతుందన్నారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన తమ్మడపల్లి(జి) ఉన్నత పాఠశాల విద్యార్థులైన జి.అరవింద్ వర్మ, వి. శివకుమార్, కె.అఖిల్ ద్వితీయ స్థానంలో ఉప్పుగల్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.నిహారిక, ఈ.సాయితేజ, బి.నిహారికలకు, తృతీయ స్థానంలో వెలుగు పాఠశాలకు చెందిన స్మృతి, అద్విత, స్నేహలకు కూనూర్ గ్రామానికి చెందిన స్వచ్ఛంద సంస్థ సేవకుడు పల్లె రాజిరెడ్డి షీల్డ్, మెడల్స్, విశ్వవాతావరణంనకు సంబంధించిన పుస్తకాలను, పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, వి.శ్రీనివాస్, బాలప్రతాపరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సల్లావుద్దీన్, మనోహర్, శ్రీనివాస్, సరోజ, పద్మ పాల్గొన్నారు.

భాధిత కుటుంబానికి గౌడ్ సంఘం పరామర్శ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో గౌడ యుజన సంఘం అధ్యక్షులు ఎడ్ల యాకుబ్ అధ్యర్యంలో శనివారం బోయిని పెంటమ్మ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని కల్లుగీత కార్మిక యుజన సంఘము సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దలు బోయిని స్వామి, బెజ్జం ఆంజనేయులు, బెజ్జం చెంద్రయ్య, బోయిని యాదగిరి స్వామి, సాయిలు(గిర్నీలా), మైసయ్య, యూవకులు ఎడ్ల యా కుబ్, ఒడ్డి కుమార్, లక్ష్మణ్, రమేష్, రాగుల యాదగిరి స్వామి, బెజ్జం అశోక్, జుట్టు యాకేష్, ఎడ్ల వాసంతకుమార్, పుల్కారం యాకయ్య, బెజ్జం మహేష్, బోయిని సాయిలు, సత్యనారాయణ, బోయిని వీరాస్వామి, జుట్టు యాకయ్య, మహేష్, బోయిని రాజు(పెరట్ల) పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం



మండలం కుందారం గ్రామానికి చెందిన వళ్ళల నరేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం నరేష్ దశ దిన కార్యక్రమానికి హాజరై ఆర్థిక సహాయం చేసి చిత్రపటం వద్ద జనగామ కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిట్ల బాబు, ఎంపీటీసీ రజిత ఉపేందర్, సర్పంచ్ శాడ సుగుణ మైసరాములు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలమకుల అబ్బా సాయిలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించాలి

- సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

నవతెలంగాణ-జనగామ

వీరనారి ఐలమ్మ నగర్ మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులు ప్లాట్ కలిగి ఇల్లు కట్టుకొని కబ్జాలో ఉన్న ప్రతీఒక్కరికి మున్సిపల్ ద్వారా ఇంటి నెంబర్లు కేటాయించి మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు. శనివారం జనగామ సీపీఎం పార్టీ ఆఫీసులో మూడో విడత లబ్ధిదారుల కమిటీ సమావేశం కళ్యాణం లింగం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు గృహలక్ష్మి ద్వారా ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని,మిషన్ భగీరథ వాటర్ పైపులు లైన్ ద్వారా మంచినీళ్లు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు ఎన్నికలలో ఇచ్చినహామీలను అమలు చేసి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2012-13 సంవత్సరంలో ఇచ్చిన ఇందిరమ్మ పట్టా లబ్ధిదారులకు 5లక్షల రుణం గృహలక్ష్మి ద్వారా ప్రత్యేక అవకాశం కల్పించి ఇవ్వాలన్నారు.అలాగే అక్కడ ఉంటున్న ప్రజలకు మౌలిక వసతులు మంచినీరు, కరెంటు, సీసీ రోడ్డు వేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల ఉపాధ్యక్షులు దామెర అబ్రహం, ముప్పట్ల జయ, లింకన్, భవాని, కర్ణ, గుండు శశిరేఖ, బాలమణి, కమల, సౌందర్య, నాగమణి, ఆనంద్, కౌర్ గంగా, కౌర్ కచ్చ గళ్ళ వెంకటేశు, భూనాద్రి వెంకటేష్,సుధాకర్,బాలస్వామి, గూడెపు మహేశ్వరి కుడుదల అంజమ్మ పాల్వాయి పద్మ తదితరులు పాల్గొన్నారు.

కార్పోరేట్ మతోన్మాద విధానాలపై పోరాడాలి

- ఫిబ్రవరి 16న దేశవ్యాప్తే సమ్మెను విజయవంతం చేయాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

మోడీ ప్రభుత్వం ఆవలంభిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలపై పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్రం బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం అనే నినాదంతో ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె కరపత్రాన్ని విడుదల చేశారు. మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, రైతు ప్రజావ్యతిరేక విధానాలను వల్ల వివిధ వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోర్టులను తీసుకువచ్చి కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయకుండా రైతాంగ పోరాటాలతో వెనక్కి తీసుకున్న మూడు వ్యవసాయ చట్టాలను తిరిగి దొడ్డి దారిన అమలు చేయాలని కుట్ర చేస్తుందన్నారు. జీఎస్టీ



పనుల భారంతో లక్షలాది చిన్న చిన్న పరిశ్రమలు మూతపడి కోట్లాది మంది కార్మికులు రోడ్డున పడ్డారు. దేశంలో నిరుద్యోగం తీవ్ర స్థాయిలో పెరిగిపోయిందన్నారు. మోడీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరగబోయే దేశవ్యాప్త గ్రామీణ బందులో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట సుధాకర్, రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, సీపీఎం మండల కమిటీ సభ్యులు వడ్లకొండ సుధాకర్, సీపీఎం నాయకులు వేల్పుల చిన్న రాములు, పెద్ద రాములు, కన్యబోయిన నాగయ్య, సీఐటీయూ మండల నాయకులు నల్లతీగల శీను, డివైఎఫ్ఐ నాయకులు కాట శీను తదితరులు పాల్గొన్నారు.

మేడారం జాతర పనులు త్వరితగతిన పూర్తి చేయాలి





- కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణ-ములుగు/తాడ్వాయి

మేడారం జాతర అభివృద్ధి పనులను సకాలంలో నాణ్యతగా పూర్తి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. శనివారం మేడారంలో జాతర పనుల పురోగతిని వివిధ శాఖ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి, పరిశీలించారు. హరిత హోటల్, దేవాలయ పరిసరాలు, ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్, ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఊరట్టం రోడ్డు అభివృద్ధి పనులు, కన్నేపల్లి సారలమ్మ దేవాలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ శాఖల ద్వారా ప్రతిపాదిత పనులన్నీ ఈ నెలాఖరుకు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తాత్కాలిక పనులు, అప్పటికప్పుడు చేయాల్సినవి ప్రణాళికాబద్ధంగా పూర్తికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయిలో ఉండి, పనుల పర్యవేక్షణ చేస్తున్నట్లు, ప్రతిరోజు పనుల పురోగతిని సమీక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కన్నేపల్లి సారలమ్మ దేవాలయం వద్ద టాయిలెట్స్ మరమ్మతులు చేయించాలని, సెంటర్‌లో ఉన్న వీధి దీపాల మరమత్తులు చేపట్టి వెంటనే అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని సదుపాయాలకల్పనకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈఓ రాజేందర్, ఈఈ పిఆర్ అజయ్ కుమార్, డిపిఓ వెంకయ్య, తాడ్వాయి తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. మేడారం, తాడ్వాయి గ్రామాల్లో జరుగుతున్న ఇంజనీరింగ్ ట్రైబల్ వెల్ఫేర్ పనులను ఐటీడీఏ పీవో అంకిత్ పరిశీలించారు. ముందుగా మేడారం ఐటీడీఏ అతిథి గృహంలో మరమ్మతు పనులను పరిశీలించి, పనులు వేగవంతం చేసి రెండు రోజుల్లో పూర్తి చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెక్నికల్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. జంపన్నవాగు వద్ద శాశ్వత దుస్తులు మార్చుకునే గదులను పరిశీలించి, యాత్రికుల ఉపయోగం కోసం సరైన నిర్వహణ కోసం గ్రామ పంచాయతీకి అప్పగించాలని గిరిజన సంక్షేమ ఇంజనీర్లను ఆదేశించారు. మ్యూజియాన్ని సందర్శించి, భవనానికి సంబంధించిన పెయింటింగ్ పనిని పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండ్‌లోని సులభ్ కాంప్లెక్స్‌ను పరిశీలించి, దాని నిర్వహణ కోసం వెంటనే గ్రామపంచాయతీకి అప్పగించాలని గిరిజన సంక్షేమ ఇంజనీర్లను ఆదేశించారు. తాడ్వాయిలో కిచెన్-కమ్-డైనింగ్ హాల్ నిర్మాణాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (జి) శ్రీ జె. వసంత్ రావు, ఐటిడిఎ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎం.రాజ్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్ బి.చందర్, అసిస్టెంట్ ఇంజనీర్ దేవిశ్రీ, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీరాము ప్రాజెక్ట్ ఆఫీసర్ పాల్గొన్నారు

పది ఫలితాల్లో జిల్లాను ముందంజలో ఉంచాలి

- అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ (లోకల్ బాడీ)

నవతెలంగాణ-ములుగు

పది ఫలితాలలో ములుగు జిల్లాను ముందంజలో ఉంచాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ (లోకల్ బాడీ) తెలిపారు. జిల్లావిద్యాశాఖ అధికారి కార్యాలయంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ (లోకల్ బాడీ) జిల్లాలోని జిల్లా పరిషత్, ప్రభుత్వ కేజీబీవీ, మోడల్ స్కూల్స్, టిఎస్ఆర్ఎస్ పాఠశాలలతో పదవ తరగతి వార్షిక పరీక్షలపై సమగ్ర సమీక్ష సమావేశం శనివారం నిర్వహించి పాఠశాల వారీగా వ్యక్తిగతంగా సమీక్ష చేశారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్‌శ్రీజమాట్లాడుతూ ములుగు జిల్లాను పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలో ముందంజలో ఉండేట్లుగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత పొందడానికి వారిని వారి స్థాయిల అనుగుణంగా గ్రూపులుగా విభజించి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఉత్తీర్ణులు అయ్యేలా సంసిద్ధులను చేయాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నట్లయితే సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు అందుబాటులో ఉన్నటువంటి పాఠశాలల నుంచి తాత్కాలికంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు ఏదో ఒక పాఠశాలను సందర్శిస్తానని విధిగా ప్రతిరోజు 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, స్లిప్ టెస్ట్ నిర్వహించి వెనువెంటనే మూల్యాంకనం చేసి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ చదువులో వెనుకబడిన విద్యార్థులకు మళ్లీ పునఃశ్చరణ తరగతులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి విజయమ్మ కోఆర్డినేటర్లు బద్దం సుదర్శన్



రెడ్డి, అర్షం రాజు, రమాదేవి, సాంబయ్య, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, మండల విద్యాశాఖ అధికారులు సామల శ్రీనివాసులు, దివాకర్, సురేందర్, వెంకటేశ్వర్లు, జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్,స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం డైరీలను ములుగు జిల్లా సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలల బలోపేతం పట్ల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు శక్తివంతన లేకుండా కృషి చేయాలన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులసంఘజిల్లా అధ్యక్షులు అనంతుల సురేందర్, ప్రధాన కార్యదర్శి సామల శ్రీనివాసులు మాట్లాడుతూ అదనపు కలెక్టర్ సూచనలను పాటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి విజయమ్మ విద్యాశాఖ అధికారులు దివాకర్, వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్లు సుదర్శన్ రెడ్డి, రాజు, సాంబయ్య, రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్ పాల్గొన్నారు.

లక్ష్యాలను చేరేందుకు కృషి చేయాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ-ములుగు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పయ్య మాట్లాడుతూ ఆరోగ్య కార్యక్రమం దాని యొక్క లక్ష్యాలను చేరుకునేందుకు ప్రతీ ఒక్కరు కూడా కృషి చేయాలన్నారు.రాష్ట్రంలో జిల్లాను ముందువరుసలో నిలబెట్టాలంటే ప్రతి ఒక్క వైద్య సిబ్బంది కూడా కృషి చేయాల్సిన అవసరం ఉంటుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 12న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమము ప్రారంభమవుతుందని, అర్హులైన పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇప్పించాలని,దీనికి అంగన్వాడీ సెంటర్ల నుండి అంగన్వాడీ సిబ్బంది పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయ సిబ్బంది సహకారం, సమన్వయంతో నూటికి నూరు శాతం విజయవంతం చేయాలన్నారు. ఈనెల 30న గాంధీజీ వర్ధంతి



సందర్భాన్ని పురస్కరించుకొని, స్పర్శ లెప్రసీ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, కుష్టు వ్యాధి లక్షణాలు కుష్టు వ్యాధి నివారణకి సంబంధించిన అవగాహన కార్యక్రమాలన్నీ క్షేత్రస్థాయిలో విరివిగా చేపట్టాలని కోరారు. సికిల్ సెల్ ఎనీమియాకు సంబంధించి పరీక్షలు అర్హులైన వారందరి నుండి చేపట్టాలని తెలియజేశారు. మేడారం మహా జాతరలో మెడికల్ క్యాంపులు నిర్ణయించిన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విపిన్ డిప్యూటీ డి ఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ రవీందర్ ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ పవన్ ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ శ్రీకాంత్ ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ వినయ్ పాలేటివ్ కేర్ వైద్యాధికారి, డాక్టర్ నమ్రత సైకియాట్రిక్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సిబ్బంది కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య డిపిఎమ్ఓ సాంబయ్య పాల్గొన్నారు.



ప్రభుత్వ భూములు పేదలకు పంచుతాం

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జువారి రమేష్

నవతెలంగాణ-జఫర్‌గడ్

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఊరుకునేదే లేదని, వాటిని పేద ప్రజలకు పంచుతామని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జువారి రమేష్ అన్నారు. మండలంలోని కొనయచలం గ్రామ రెవెన్యూ శివారులో ఉన్నటువంటి భూమి సర్వే నెంబర్ 161/సీ2లో 26 ఎకరాల 22గుంటలు భూమిని శనివారం మండల కమిటీ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న అధికారులు పట్టి పట్టనట్టుగా ఉండటం సరైంది కాదన్నారు. కోనాయచలం గ్రామ రెవెన్యూ శివారులో ఉన్న భూమిపై గతంలో సీపీఐ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి గుడిసెలు వేయించి భూ పోరాటాలు చేసిందన్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అన్యాక్రాంతంగా కెనాల్ వరద కాలువ మట్టిని తీసుకొచ్చి భూమిలో చిన్నచిన్న కుంటలను సైతం ఇప్పుడు చేసి ఆక్రమించుకుంటున్న వారిపై రెవెన్యూ అధికారులు చర్య తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. రెవెన్యూ అధికారులు పార్టీ నాయకులు అండ దండలతోనే అక్రమణా దారులు ప్రభుత్వ భూముల హద్దులను సైతం పెగిలించి ఆక్రమించుకుంటున్నారన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా ప్రభుత్వ భూమిని అర్హులైన వారికి పంచాలని వారిపై కేసులుపెట్టాలని లేనిపక్షంలో పోరాటాలు నిర్వహించి గుడిసెలువేయించి పేదలకు పంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అజ్మీర శ్రీను, రాములు, రెడ్యా, యాకూబ్, భానోత్ రెడ్యా, దసురు, బాలాజీ, శ్రీకాంత్, రూప్ల నాయక్, జోగు ప్రభాకర్ పాల్గొన్నారు.



ఉత్తమ కళాకారులకు అవార్డులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి జనగామ జిల్లా అధ్యక్షుడిగా ఉత్తమ గాయకుడిగా మండల కేంద్రానికి చెందిన గట్టగల్ల సంజీవ ప్రశంస పత్రం, డప్పు కళాకారుడు డప్పు రాజు కూడా ఉత్తమ డప్పు కళాకారుడు, మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన జనగామ శంకర్ సాంస్కృతిక సారథి కవి గాయకులు అవార్డు కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ల చేతుల మీదుగా అందుకున్నారు.

జిల్లా స్థాయికి ఎంపికైన శ్రీ సాయి ప్రశాంతి విద్యార్థులు



నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని కామారెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాలలో శనివారం మండల స్థాయి చెకుముకి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీలకు మండలకేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ విద్యార్థులు పి.శశాంక్, కె.సిద్దార్థ,టి.శివచరణ్ జిల్లా స్థాయికి ఎంపికై, మండల స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో చెకుముకి నిర్వాహకులు లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, ప్రసాద్ పాల్గొన్నారు.



కోతులతో నానా అగచాట్లు

- పంటల నాశనం-ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గ్రామీణ ప్రాంతంలో కోతులతో రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వరి పంట పొట్ట దశ వచ్చినప్పుడు మొదలై వరి కోసే వరకు పంటను నాశనం చేస్తున్న పరిస్థితి నెలకొంటున్నది. అదేవిధంగా ప్రత్తిపంట కాయ అయినది మొదలు నిత్యం రైతులు పంట చేను కావాలికాస్తున్న పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో కూడా కూరగాయలు ఇళ్లలో కూరగాయ చెట్ల పాదులు పెట్టినను పిందే దశ నుండే కాయకూరలు దక్కడం లేదని ప్రజలు విచారణ వ్యక్తం చేస్తున్నారు. రైతులు పంటచేలను కాపాడుకొనుటకు గుంపుగా ఏర్పడి ఒక చోటు నుండి ఇంకొక చోటికి కోతులను పారాదోలుతున్న పరిస్థితి ఏర్పడుతున్నది. ఈ సందర్భంలో రైతులపై కోతులు దాడి చేసి గాయపరుస్తున్న సందర్భాలు అనేకం ఉంటున్నాయి. రోడ్డుపై కోతులు గుంపులు గుంపులుగా చేరి దాడి చేస్తున్న పరిస్థితులు నెలకొంటున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టి పంట పొలాలను కాపాడుకొనుటకు రైతులకు సహకరించాలని రైతులు, ప్రజలు కోరుకుంటున్నారు.

వాస్విక్ సేవలను అభినందించిన మంత్రి కోమటిరెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని రాజ్‌భవన్ ఆహ్వానం మేరకు తేనేటి విందులో పాల్గొనాల్సిందిగా వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు రాజ్‌భవన్ గవర్నర్ ఆహ్వానం (ఎట్ హెూం) కార్యక్రమానికి చైర్మన్ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వాస్విక్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి తెలుసుకొని అభినందనలు తెలిపారు.

నిరుపేద గాయకురాలికి లక్ష్మణ్ చేయూత

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

నిరుపేద కుటుంబానికి చెందిన గాయకురాలు మద్దెల సమ్మక్క ప్రతిభను గుర్తించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీనరసింహారావు ఆమెకు ఆర్థికంగా చేయూనందించారు. మంగపేట మండలం నిమ్మగూడెం గ్రామానికి సమ్మక్క కుటుంబంతో సహా కొన్ని రోజుల క్రితం లక్ష్మీ నరసింహారావును కలిసి వారి ఆర్థిక పరిస్థితిని వివరించారు. దాంతో స్పందించిన ఆయన పాటలకు ఉపయోగపడే సంగీత పరికరాలు ఆమెకు బహూకరించారు. ఇటీవల ఆమె మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలకు సంబంధించిన పాటను రచించి ఆలపించింది. కాగా ఈ ఆడియో పాటను లక్ష్మీ నరసింహారావు తన నివాసంలో శనివారం స్థానిక నాయకుల ఆధ్వర్యంలో లాంచ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈమె పాటలను గుర్తింపు వచ్చే విధంగా సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ, కాకుల మర్రి ప్రదీప్, తాడూరి రఘు, బట్టు రమేష్, బాస పుల్లయ్య పాల్గొన్నారు.



మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదులో గూడూరు బ్లాక్ కాంగ్రెస్ కత్తి స్వామి, మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి యాకుబ్ పాషా,యూత్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ నాయక్, మహేష్ నాయక్ కలిశారు. గూడూరు మండల కేంద్రంలోని చంద్రుగూడెం ప్రాంతంలో సాగు భూమి గత ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఏకలవ్య స్కూల్ పేరుతో నిరుపేద రైతుల భూమి, గిరిజన భూములను తీసుకున్నారని, రైతులుఎదురు తిరిగితే పోలీసు కేసులుపెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కేసులకు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని మంత్రికి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు. వారికి తగు న్యాయం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించి మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్‌కు ఆదేశిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించారు.

మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ



నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండలకమిటీ ఆధ్వర్యంలో తొర్రూర్ జూనియర్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ కళాశాలకు సరైన భవనం లేక విద్యార్థులకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. భవనం శిథిలావస్థలో ఉండడం వలన విద్యార్థులు బిక్కు బిక్కు మంటు చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. గత ప్రభుత్వాలు విద్యార్థులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. విద్యార్థులు ఎస్ఎఫ్ఐ సభ్యత్వం తీసుకొని విద్యార్థుల సమస్యల పరిష్కారపోరాటంలో ముందుండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వినోద్, నరేష్, మహేష్, వెంకి పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి

- జూనియర్ సివిల్ జడ్జి మట్టా సరిత



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండి పాఠశాల స్థాయి నుంచి వాటిపై అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత అన్నారు. శనివారం మండలంలోని అమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ర్యాగింగ్ ఈవ్‌టీజింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని, మైనర్లు వాహనాలు నడపరాదని, గంజాయి వంటి మాదకద్రవ్యాల వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు కె.వీరన్న, లాయర్ గణపురం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి : సర్పంచ్

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం వెంకట్య నాయక్ గ్రామంలో మూడు సంవత్సరాలుగా వసూలు చేస్తున్న ఇంటి పన్ను డబ్బులు సుమారు లక్ష రూపాయలు గ్రామ పంచాయతీలో జమచేకుండా కాజేసిందని వెంకట్యతండ గ్రామ కార్యదర్శి పై వెంటనే చర్యలు తీసుకోవాలని, అదే గ్రామ సర్పంచ్ గుగులోతు సూరనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సర్పంచ్ సూరనాయక్ విలేకర్లతో మాట్లాడుతూ 2021 డిసెంబర్‌లో వెంకట్యతండ గ్రామ పంచాయతీకి కొత్త కార్యదర్శిని నియమించడం జరిగిందన్నారు. అప్పటి నుంచి నేటి వరకు వసూలు చేస్తున్న గ్రామంలోని ఇంటి పన్ను ఒక్క రూపాయి కూడా జీపీలో జమచేయలేదని ఆరోపించారు. అదేవిధంగా కల్యాణ లక్ష్మి లబ్ధిదారుల వద్ద కార్యదర్శి చేతివాటం ప్రదర్శించిందని ఆరోపించారు. గ్రామంలో పారుశుద్ధ్యం పనులు చేపట్టాలని సూచించినప్పటికి నాకు సంబంధం లేదని కార్యదర్శి చెప్పడం దారుణమన్నారు. కొద్ది రోజులుగా గ్రామంలో కారుచీకట్లు కముకున్నాయని వీధి లైట్లు ఏర్పాటు చేద్దామని చెప్పినప్పటికి సర్పంచ్‌గా సమయం అయిపోయిందని, నీకు అవసరం లేదని హేళనగా చేస్తూ మాట్లాడుతుందని అవేదన వ్యక్తం చేశారు. విధులకు రాకపోవడంతో పాటు ఎన్నిసార్లు ఫోన్ చేసిన కార్యదర్శి లిఫ్ట్ చేయదన్నారు. ఇట్టి కార్యదర్శిపై సంబంధిత ఎంపీఓ, ఎంపీడీవోకు గతంలో అనేక సార్లు ఫిర్యాదు చేసిన ఎంతమాత్రం పట్టించుకోవడం లేదని సర్పంచ్ వాపోయారు. ఇప్పటికైన అధికారులు స్పందించి వెంకట్యతండ గ్రామ కార్యదర్శిపై విచారణ చేపట్టి చర్యలు తసుకోవాలని సర్పంచ్ సూరనాయక్ కోరారు.ఇదే విషయంపై జిల్లా కలెక్టర్, డీపీవోకు ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ అయన తెలిపారు.

గుంటూరుకారం సినిమాలో పేర్లను తొలగించాలి



నవతెలంగాణ-బయ్యారం

గుంటూరు కారం సినిమాలో విలన్స్‌కు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టారని, అదే విధంగా మడత కుర్చీ బూతు పాటను తొలగించాలని ప్రగతిశీల యువజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి, రమేష్, సురేష్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ పీడిత ప్రజల విముక్తికి మార్గం చూపిన మహనీయుల పేర్లను సినిమాలో విలన్లకు పెట్టడం సరికాదన్నారు. అదే విధంగా నూతన విద్య విదానం 2020ను రద్దు చేయాలని ప్రొటెస్ట్ మార్చ్ ఫిబ్రవరిలో డిల్లీలో జరుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు వీరచందర్ రాజు, వెంకటేష్, హరిసింగ్, మధు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి ఘన సన్మానం



నవతెలంగాణ-బయ్యారం

మండల వర్కింగ్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని శనివారం ఎల్‌హెచ్‌పిఎస్ ఎకమత్రో, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు వాంకుడోత్ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ టీపీసీసీ సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ ఘనంగా సన్మానించారు. మండల వర్కింగ్ ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఉప్పలపాటి దినేష్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఇస్లావత్ నరేష్, సహాయ కార్యదర్శిగా సూర్నపాక రమేష్, కోశాధికారిగా సింగరపు రమేష్‌లతో పాటూ కమిటీ సభ్యులను ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ స్టేట్ కో కన్వీనర్ గుగులోత్ భీమా నాయక్, స్టేట్ జనరల్ సెక్రటరీ వాసు నాయక్, వర్కింగ్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు వేమ్మిశెట్టి సతీష్, తోట శ్రీను, హలావత్ లాలు, కత్తి రమేష్, నరసింహారావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నడుస్తున్న హంగర్ రిలీఫ్ ప్రోగ్రాం శనివారం లయన్ రాపాక కుమారస్వామి సహకారంతో 27వ రోజువారి తండ్రి రాపాక వీరస్వామి జ్ఞాపకార్థంగా పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ బెజ్జం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తండ్రి జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ బెజ్జం ప్రేమ్ కుమార్‌తో పాటు వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డాక్టర్ కే.చంద్రశేఖర్ విశాల, ట్రెజరర్ సామకూర నరసయ్య, ఫాస్ట్ జెడ్‌సి ఎర్రం శ్రీరాములు, ఫాస్ట్ ట్రెజరర్ బొప్పిడి రామ్మోహన్ రెడ్డి, లయన్ మారం సమ్మిరెడ్డి, ఫాస్ట్ ట్రెజరర్ చింత కరుణాకర్, కరివేదుల కృష్ణారెడ్డి, తంగళ్ళపల్లి భాస్కర్, రుద్ర శ్రీకాంత్, కొడకండ్ల ప్రభాకర్, రాపోలు శ్రీనివాస్, ముదిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మడిపెద్ది వెంకటేష్, టిఆర్ఎస్ కేసముద్రం టౌన్ ప్రెసిడెంట్ వీరు నాయక్, వెంకన్న నాయక్, రాజేష్, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఎలక్ట్రానిక్ వస్తువుల బహుకరణ



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి పాఠశాలకు రిపబ్లిక్ దినోత్సవ వేడుకల్లో భాగంగా రాంచర్ల శ్రీకాంత్ మాధవి దంపతులు శనివారం 70,000 విలువచేసే ప్రొజెక్టర్ స్క్రీన్సర్ ఆడియో సిస్టం రూటర్, 45 డిక్షనరీ బహుకరించారు. హనుమకొండ జిల్లా నడి కూడా మండలం రాయపర్తి గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో పుట్టినటువంటి శ్రీకాంత్ ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ పాఠశాలలకు సహాయం చేయాలని ఆలోచనతో ఏటూర్‌నాగారం మండలంలోని నార్త్ ప్రాథమిక పాఠశాల, గోవిందపేట మండలంలోని చల్వాయి ప్రాథమిక పాఠశాలలకు లక్ష 20వేల రూపాయల ఖరీదైన కంప్యూటర్ వస్తువులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ గోవిందరావు పేట అధ్యక్షులు సూడి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం అవసరమని ఆ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, కాటన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.వాసుదేవరెడ్డి, సర్పంచ్ చల్వాయి ఈసం సమ్మయ్య, ఉపసర్పంచ్ ప్రసాద్, విద్యా కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, దీప్తి, శ్రీదేవి, మాధవి, లత, రమేష్, మల్లారెడ్డి, దిలీప్, కుమార్, శివ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శివ సత్తులపై దాడులు అమానుషం : మానుపెల్లి వేణు



నవతెలంగాణ-మంగపేట

భగవంతుని సేవలో నిమగ్నమై భగవతార్చనకు జీవితాలను అంకితం చేసే శివ సత్తులపై దాడులు జరపడం అమానుషమని శివ సత్తుల సంఘం జిల్లా ఇంఛార్జి మనుపెల్లి వేణు అన్నారు. వేణు శనివారం దాడికి గురైన మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన శివశక్తి జడ్డి జశాలమ్మను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే శివ సత్తులపై అనుమానంతో దాడులు జరిపితే సహించేది లేదని హెచ్చరించారు. శివ సత్తులందరికి తమ సంఘం అండగా నిలిచి కాపాడుకుంటుందని వేణు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల శాఖ అధ్యక్షురాలు జోగిని భవాని తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- త్వరలో ఇందిరమ్మ గ్రామ కమిటీలు
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

గ్రామాల సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఫతేపురం మడిపల్లి గ్రామాలలో నూతన గ్రామపంచాయతీల ప్రారంభోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే కాబట్టి, గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత మన అందరి మీద ఉందని, రాష్ట్రాన్ని నడిపించడంలో సచివాలయం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. త్వరలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ గ్రామ కమిటీలు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చూడాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తాను కట్టుబడి ఉంటానని, వారు ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలవవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు,వైస్‌ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, మండలాధ్యక్షులు సుంచు సంతోష్ కుమార్, గ్రామ సర్పంచ్ వేల్పుల అంజలి ఐలయ్య, ఉప సర్పంచ్ రామలింగం అధికారులు జెడ్పీ సీఈవో నర్మద, ఎంపీడీవో సింగారపు కుమార్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

నియోజకవర్గంలోని అవసరార్థులను అన్ని విధాల ఆదుకుంటామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని కర్కాల గ్రామంలో పేదరికంతో అల్లాడుతున్న చిదిరాల సోమలక్ష్మి, కమలమ్మలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డిలు అండగా నిలిచారు. వారి పరిస్థితిని స్థానికులు కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలు శనివారం బాధితులకు బియ్యం, నిత్యవసర సరుకులు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో పేదలకు సంక్షేమ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పేదరికంతో ఎవరు మరణించకూడదనేది తమ ఉద్దేశమని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ ఉండదని, నియోజకవర్గ ప్రగతి నిరంతరం కొనసాగుతుందన్నారు. త్వరలో ఇందిరమ్మ గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గానికి తొలి విడత రూ.10 కోట్లు కేటాయించేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి, ఎర్ర మల్లారెడ్డి, రావుల కిషన్ రెడ్డి, తోట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ స్థాపనతో వేలాది మందికి ఉపాధి

- టీపీసీసీ సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ పునర్విభజన చట్టంలో పొందుపరచిన విధంగా బయ్యారంలో ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడంతో స్థానికంగా వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని టిపిసిసి సభ్యులు, మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్న డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడానికి అన్ని వనరులు, సౌకర్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పునర్ విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడానికి కేంద్రం నిధులు కేటాయించాలని ఆయన కోరారు. స్థానికంగా ఉండే ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఉక్కు పరిశ్రమ స్థాపన ధ్యేయంగా ఉక్కు సంకల్పంతో ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు. బయ్యారం పెద్ద చెరువును రిజర్వాయర్‌గా మార్చి రైతులకు సాగు, త్రాగు నీరు అందించాలన్నారు. కాంగ్రెస్ తరపున మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా తాను టికెట్ ఆశిస్తున్నట్లు అందులో భాగంగా పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాలలో విస్తృతంగా పర్యటిస్తూ, స్థానిక సమస్యల గురించి తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు తనకు పూర్తి మద్దతు తెలిపి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చి, గెలిపిస్తే పార్లమెంట్ పరిధిలోని అన్ని సమస్యల గురించి, వాటి పరిష్కార దిశగా ఢిల్లీలో తన గొంతు వినిపిస్తానని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో ఎల్‌హెచ్‌పిఎస్ ఎకమత్రో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు వాంకుడోత్ మంగిలాల్ నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ స్టేట్ కో కన్వీనర్ గుగులోత్ భీమా నాయక్, స్టేట్ జనరల్ సెక్రటరీ వాసు నాయక్, నాయకులు సూర్య రాథోడ్, వినోద్, చిట్టిబాబు, కిషోర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మంత్రిని కలిసిన వెంటేశ్వర్లు

- వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని వరంగల్ ఉమ్మడి ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌ని కోరినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం హైదరాబాదులో ఉమ్మడి వరంగల్ ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌లో గత కొన్ని ఏళ్ల నుండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్నానని అన్నారు. నాకు వరంగల్ ఎంపీ అభ్యర్థి స్థానం కల్పించాలని తన బయోడేటా అందజేస్తున్నట్లు తెలిపారు. నాకు అ టికెట్ వచ్చేందుకు మీయొక్క సహాయ సహకారాలు అందించాలని కోరినట్లు తెలిపారు. వారితో పాటు కాంగ్రెస్ నాయకులు సట్ల యాకయ్య, రత్నపురం యాకయ్య పాల్గొన్నారు.

మృతి చెందిన కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

- వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభిమాని చింతకుంట్ల ఉమేష్ తాతమ్మ జల్ల బక్కమ్మ ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబాన్ని శనివారం పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి ఆ కుటుంబానికి అందించినట్లు వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, కాంగ్రెస్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చెన్న బోయిన శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఎంతో మందికి తన వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందించిన వ్యక్తి అని అన్నారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని కోరారు. వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేరుమాండ్ల శంకర్, పిట్టల ఉప్పలయ్య, సింగారపు సుధీర్, పిట్టల యుగేందర్, జెల్ల ఉపేందర్, పేరుమాండ్ల క్రాంతి, జెల్ల వెంకటయ్య, ఏడెల్లి శ్రీను, అశోధ భీముడు,జెల్ల రామచంద్రు, జెల్ల మల్లయ్య పాల్గొన్నారు.



ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఇంటర్ పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. శనివారం ఐడిఓసి లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి అధ్యక్షతన కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలకు 19 థియరీ, 46 ప్రాక్టికల్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 9546 మంది జనరల్ కాగా, 8541 ప్రాక్టికల్స్‌కు హాజరవుతున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 1 నుండి ప్రాక్టికల్స్ 15 వరకు నిర్వహిస్తామని, థియరీ పరీక్షలు ఫిబ్రవరి 28 నుండి మార్చి 14 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. పరీక్షకు ముందు ఒక గంట ముందుగా విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకునేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించామన్నారు. విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరాకు, పంచాయతీ, మున్సిపల్ శాఖ అధికారులు శానిటేషన్ చేపట్టాలని, త్రాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లను, యాంటీ బయాటిక్ మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పోలీస్ శాఖ బందోబస్తు చేపట్టాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ ఆకస్మికంగా పర్యవేక్షిస్తుందన్నారు. పోలీస్ శాఖ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా సిబ్బందితో ప్రశ్నపత్రాలు పరీక్షకు అరగంట ముందు కేంద్రాలకు అందించడం, జవాబు పత్రాలు ప్యాకింగ్ పటిష్టంగా చేపట్టి పోస్టల్ శాఖకు అందజేయాలన్నారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్న పాత్రల ప్యాకింగ్ చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీ సత్యనారాయణ, తొర్రూరు ఆర్డిఓ నరసింహా రావు, ఇంటర్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, విద్యాశాఖ అధికారి రామారావు, విద్యుత్ శాఖ అధికారి నరేష్, డివిజనల్ పంచాయతీ అధికారి గంగ భవాని, ఆర్టీసీ డిఎం శివప్రసాద్, వైద్యశాఖ అధికారి అంబరీష, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు నివేదికను రద్దు చేయాలి

నవతెలంగాణ-గార్ల

ఎంపీడీవో రవీందర్ ఏకపక్షంగా ఇచ్చిన తప్పుడు నివేదికను ఉన్నతాధికారులు రద్దు చేయాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జడ సత్యనారాయణ కోరారు. మండల కేంద్రంలో ఇర్రి రవి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని పుల్లూరు గ్రామానికి చెందిన పేద మహిళ అన్నం వీరమ్మ ఇంటి స్థలం గురించి ఏక పక్షంగా వ్యవరిస్తూ దారి విషయంలో నిర్ధారణ చేయడం తగదన్నారు. 40 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన ఇంటి స్థలంకు రెండు వైపులా దారి ఉందని, వీరమ్మ ఇంటి పత్రాలు వాంగ్మూలం తీసుకోకుండా కొంత మందికి అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చాడని ఇది సరైంది కాదని, దానిపై ఉన్నత అధికారులు స్పందించి ఎంపిడివో అందించిన తప్పుడు నివేదికను పరిగణనలోకి తీసుకోకుండా క్షేత స్థాయి విచారణ జరపాలని, ఏకపక్ష నివేదిక అందించిన ఎంపిడివోపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై ఎంపిడివో రవీందర్‌ను వివరణ కోరేందుకు ఫోన్ చేయగా ఫోన్ ఎత్తలేదు. ఈ సమావేశంలో జె.ఐలమ్మ, శ్రీనివాస్, ఉమా, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలోనే పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అవుతాపురం, రాజామాన్ సింగ్ తండా, కాన్వాయిగూడెం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ఆయా గ్రామాల సర్పంచులు సలిదండి మంజుల సుధాకర్, గుగులోత్ పటేల్ నాయక్, మద్దెల కరుణా ఆంజనేయులుతో కలిసి ప్రారంభించారు. పలు గ్రామాల్లోని కల్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దోచుకో.. దాచుకో అనే సిద్ధాంతాన్ని అమలుజేస్తూ, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలారని విమర్శించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురిచేసారన్నారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. గ్రామాలు, తండాల్లో నెలకొన్న సమస్యలను సేకరిస్తున్నామని, ప్రాధాన్యత ఆధారంగా ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి, ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వీరంగటి మహేందర్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, మండల ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, మండలాధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, తోటకూరి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, దుంపల కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, పన్నీరు వేణు, మహిళా కాంగ్రెస్ మండలాధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, మండల పట్టణాధ్యక్షుడు అనపురం శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ బానోత్ జగ్గా నాయక్, బానోత్ సీతారాం నాయక్, సతీష్, నాయకులు గద్దల ఉప్పలయ్య, సుంకరి అంజయ్య, బెడద మంజుల, చిలుక సంపత్, అనపురం వినోద్, చెరుకు సత్యం, ఆవుల మహేష్, రంగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి : హెచ్‌ఎం కళాధర్

నవతెలంగాణ-పెద్దవంగర

నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుండే లక్ష్యాన్ని ఎంచుకుని, లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పినగాని కళాధర్ అన్నారు. గ్రామానికి చెందిన ముత్తినేని లక్ష్మణ్ తన తల్లిదండ్రులు విజయ-మోహన్ జ్ఞాపకార్థం పదో తరగతి విద్యార్థులకు శనివారం రూ.17 వేలు విలువ చేసే పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పరిరక్షణకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయం అన్నారు. ప్రతీ విద్యార్థికి పదో తరగతి ఎంతో కీలకమని, దాతల దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకుని, ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు బిక్షపతి, సోమన్న, సత్తయ్య, వెంకటేశ్వర్లు, రవి, కృష్ణమూర్తి, సుధాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం : హెచ్‌ఎం శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవంగర

పదిలో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ కొనసాగిస్తున్నామని మండల నోడల్ ప్రధానోపాధ్యాయుడు బుధారపు శ్రీనివాస్ అన్నారు. వేక్ అప్ కాల్‌లో భాగంగా శనివారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి ఎడ్ల నాని తో జిల్లా విద్యాశాఖాధికారి రామారావు ఉదయం 5 గంటలకు టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా డీఈవో ఉపాధ్యాయులు, విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారని హెచ్‌ఎం తెలిపారు. ఈ మేరకు హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రతీ ఉపాధ్యాయుడు దత్తత తీసుకున్న విద్యార్థులకు ఉదయం 5 గంటలకు వేక్ అప్ కాల్ చేయాలన్నారు. ఉదయం ప్రశాంత వాతావరణంలో ఏకాగ్రతతో చదవడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని సూచించారు. ఫిబ్రవరి 5 నుండి గ్రాండ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు, పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలన్నారు. వంద శాతం ఉత్తీర్ణత సాధన కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

ఎలక్ట్రీషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మరిపెడ

మండలంలో ఎలక్ట్రీషియన్ డే సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు బయ్యా రవి ఆధ్వర్యంలో శనివారం ఎలక్ట్రీషన్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎలెక్రిషన్ కార్మికులను ఆదుకోవాలని, కార్మికులందరికీ లేబర్ కార్డులు ఇప్పించాలని కోరారు. యూనియన్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని, కార్మికులకు ప్రమాద భీమా అందించాలన్నారు. తొలుత పట్టణంలో బైక్ ర్యాలీ తీసి అనంతరం జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్యామ్, నాగరాజు, వేణు, రాజేందర్, శ్రీను బోధ, సతీష్ బల్ల, రావిరాళ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అపరాల సాగులో అధిక దిగుబడులు సాధించాలి



నవతెలంగాణ-గార్ల

వ్యవసాయ అధికారుల సలహాలు,సూచనలు పాటిస్తూ అపరాల సాగులో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కెవికె మాల్యాల శాస్త్రవేత్తలు కిషోర్ కుమార్, క్రాంతి కుమార్‌లు అన్నారు. మండల పరిధిలోని అంజనాపురంలో రైతు వాంకుడోత్ సీతారాం సాగుచేస్తున్న మినప పంటలను శనివారం మాల్యాల శాస్త్రవేత్తలు,స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలపై ఆశించే పురుగులు, తెగుళ్ళ నివారణకు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ సాగు చేసుకుని అధిక దిగుబడులు సాధించి లాభాలు పొందాలని రైతులకు సూచించారు. పంటలను పరిశీలించిన వారిలో ఎవో కె.రామారావు, ఎఇవోలు రాజశేఖర్, ప్రశాంత్, స్థానిక రైతులు ఉన్నారు.

రికార్డులు పరిశీలన

నవతెలంగాణ-మహాముత్తారం



మహాముత్తారం మండలము ములుగుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీలు , స్కూల్ రికార్డులను పరిశీలించిన ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు శనివారం ములుగుపల్లి అంగన్వాడి దుంపిల్ల పల్లె, బొగ్గుల పల్లె అంగన్వాడి కేంద్రాలను, బొగ్గుల పల్లె పాఠశాలను, ములుగుపల్లి హైస్కూల్, ప్రైమరీ స్కూల్ ను, ములుగుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలంను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, పంచాయతి కార్యదర్శి పాగే లక్ష్మి పాల్గున్నారు.

ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేసిన మండల స్పెషల్ అధికారి అవినాష్

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని ఆన్ సాన్ పల్లి గ్రామంలో ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రాన్ని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రా ఆదేశాల మేరకు శనివారం మండల స్పెషల్ అధికారి అవినాష్ ఆకస్మికంగా తనికి నిర్వహించారు. ఈ సందర్భంగా రోజువారీ సిబ్బంది హాజరు రిజిస్టర్,మందులు,ఉప కేంద్రంలో మౌలిక వసతులపై అరా తీశారు.వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



బీసీ హాస్టల్ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలకేంద్రంలో ఉన్నటువంటి బీసీ బాయ్స్ హాస్టల్లో ఉన్నటువంటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని బీసీ హాస్టల్ విద్యార్థులతో కలిసి శనివారం మాట్లాడిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు అనంతరం మాట్లాడుతూ సమస్యలను పలుమార్లు హాస్టల్ వార్డడానికి చెప్పడం జరిగింది. అదే విధంగా గత కొన్ని నెలలుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించడం జరిగింది. సర్వేలో వచ్చినటువంటి సమస్యలు విద్యార్థులకు కనీసం మౌలిక సదుపాయాలు లేకపోవడం అదేవిధంగాబాత్రూం సమస్యలు విద్యార్థుల రూములు తలుపులు ఫ్యాన్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు అందులో ముఖ్యంగా విద్యార్థులకు కనీసం మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల హాస్టల్లో చదువుకున్న విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు విద్యార్థులు స్నానం చేయడానికి అదేవిధంగా వాటర్ తాగడానికి చాలా ఇబ్బంది అవుతుందని వారు హెచ్చరించారు బాత్రూం సమస్యల పైన పలుమార్లు చర్చించిన పట్టించుకోనటువంటి పాటించాలి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ మహదేవపూర్ మండల్ కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా విద్యార్థులకు కనీసం మెనూ ప్రకారం భోజనం అందించడం లేదు, విద్యార్థులు వార్డెన్సర్ దష్టికి తీసుకువెళ్లిన కనీసం పట్టించుకునే పరిస్థితి లేదు, ఈ సమస్యలన్నీ ఎక్కడికి వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టుగా వ్యవహరిస్తున్న బీసీ హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మహదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అదేవిధంగా విద్యార్థులతో మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది

ఫైర్‌స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు



నవతెలంగాణ-ములుగు

నో బ్యాగ్ డే సందర్భంగా అగ్నిమాపక దళ కార్యాలయాన్ని ములుగు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం సందర్శించారు. ప్రభుత్వ కార్యాలయాల సందర్శనలో భాగంగా జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక దళ కార్యాలయాన్ని సందర్శించగా అక్కడి అధికారులు సాధారణంగా జరిగే అగ్ని ప్రమాదాల గురించి, అగ్ని ప్రమాదాలను నిరోధించే కార్యక్రమం గురించి విద్యార్థులకు వివరించారు. ఎటువంటి అగ్నిప్రమాదం జరిగితే ఎటువంటి చర్యలు చేపట్టాలో పరికరాలతో వివరించారు. ఈ కార్యక్రమం పట్ల విద్యార్థులు అగ్ని ప్రమాదాలు వాటి నష్ట నివారణ చర్యల గురించి పూర్తి అవగాహనను పొందినట్లు తెలిపారు.

విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

- తహశీల్దార్ శ్రీనివాసరావు

నవతెలంగాణ-మంగపేట

రాష్ట్రవ్యాప్తంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా వాజేడు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ వాజేడు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో భారతదేశం అగ్రగామిగా ఎదగాలంటే విద్యార్థులు బాల్యంలోనే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు.అనంతరం సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా నాయకులు జెజ్జరీ దామోదర్, సౌమ్య, ఉపా ధ్యాయిని సరోజ, ఉపాధ్యాయులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం



నవతెలంగాణ-గోవిందరావుపేట

గణతంత్ర దినోత్సవం సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏ ఏటూరునాగారం పరిధిలో గల ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఆశ్రమ పాఠశాలల /వసతి గృహాలలో సేవలందించిన ఉద్యోగులకు పీవో అంకిత్ ప్రశంసాపత్రాలతో శనివారం సత్కారించారు. గోవిందరావుపేట ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కర్లపల్లి ఉపాధ్యాయులు అజ్మీరా రాజు, హిందీ గ్రేడ్-2, యాలం ఆదినారాయణ స్పోర్ట్స్ ఆఫీసర్ ములుగుతో పాటు పాఠశాల గణితం ఉపాధ్యాయులు యాప సమ్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్ పాఠశాల బందం ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.దయసాగర్, పీ. అశోక్, జగపతిరావు, సమ్మయ్య, రాములు, లక్ష్మయ్య, మల్లయ్య, రాజు, బాలు, కృష్ణ మూర్తి, రమణి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా బాలికల పాఠశాల తనిఖీ చేసిన తహసిల్దార్

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల హాస్టల్ ను శనివారం రాత్రి తహసిల్దార్ మురళీధర్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఆదేశాల మేరకు హాస్టల్ తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు హాస్టల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లాలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 29న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 5700 కోట్ల స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయన్నారు. మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు సరిగా స్కాలర్షిప్స్ రావడం లేదన్నారు. ప్రభుత్వ విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపా లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్ లో చదువుకునే విద్యార్థులకు మెస్, కాస్మోటిక చార్జీలు పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటిని వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయాలన్నారు. అంతే కాకుండా ఎస్ ఎం హెచ్ హాస్టల్స్ విద్యార్థులకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్య రంగ సమస్యలను పరిష్కరించడంలో నాటి కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు అయినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగ సమస్యల పైన దష్టి పెట్టి వెంటనే పరిష్కరించలన్నారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కోటేష్, విష్ణు, ఎస్సీ బాయ్స్ ఎస్ఎంఎస్ హాస్టల్ కమిటీ సభ్యులు వంశీ, శ్రీకృష్ణ ,శేఖర్ పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

భూపాలపల్లి డిఎస్పీ ఏ. రాములు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆటో డ్రైవర్లు, ఆటోలను నడిపే సమయంలో తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని భూపాలపల్లి డిఎస్పీ ఏ. రాములు అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలతో భూపాలపల్లి ఎస్సై శ్రావణ్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ నిమిత్తం జరిగిన ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమానికి భూపాలపల్లి డిఎస్పీ ఏ. రాములు ముఖ్యఅతిథి గా హాజరయ్యారు. అంబేద్కర్ సెంటర్ నుండి జయశంకర్ విగ్రహం వరకు ఆటోలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. లైసెన్స్‌లు తప్పకుండా తీసుకోవాలన్నారు. తాగి వాహనాలు నడపవద్దని,. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలను నడపాలని, ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడేలా



ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డిఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎస్సై శ్రావణ్, భూపాలపల్లి ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, పోలిసు సిబ్బంది, ఆటో యూనియన్ నేతలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

చెకుముకి పరీక్షలతో విద్యార్థులకు ఎంతో విజ్ఞానం



మండల విద్యాశాఖ అధికారి రఘుపతి

నవతెలంగాణ-గణపురం

చెకుముకి పరీక్షలతో విద్యార్థుల్లో జ్ఞానం పెంపొందుతుందని ఎంఈవో రఘుపతి పేర్కొన్నారు. శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో హాజరై మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. అనంతరం పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికేట్లను ప్రదానం చేసినట్లు జిల్లా జనవి జ్ఞాన వేదిక వలంటీర్ శివశంకర్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం దేసు సతీష్ కుమార్, భరత్ కుమార్, కుమారస్వామి, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, దేవేందర్, సదానందం, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మొగుళ్ళపల్లి : విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని జెడ్పిహెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగళి విజయపాల్ రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ విజయభాస్కర్ అధ్యక్షతన జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.విద్యార్థులు లాజికల్ థింకింగ్ అలవాటు చేసుకోవాలన్నారు.సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను నిర్మూలించడం కోసం విద్యార్థులు కషి చేయాలని సూచించారు.జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొనగ మహాత్మా జ్యోతిభాపులే మొగుళ్ళ పల్లి విద్యార్థులు ప్రథమ, మహాత్మా జ్యోతభాపూలే వెంకటపూర్ విద్యార్థులు ద్వితీశ్రేణిలో గెలుపొందారు.ఫిబ్రవరిన 3న జరిగే జిల్లా స్థాయిలో జరిగే టెస్టుకు ఎంజెపి మొగుళ్ళ పల్లి విద్యార్థులు హాజరు కావాలని కోరారు. అనంతరం టెస్టులో గెలుపొందిన విద్యార్థులకు మెమోంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ కుమారస్వామి, మండల కో కన్వీనర్ రాజు, అనిల్ కుమార్ వివిధ పాటశాల ల గైడ్ టీచర్ లు పాల్గొన్నారు.



మహాముత్తారం : విద్యార్థులు మేధస్సుకు పదును పెట్టి, వారిలో సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించేందుకు వారిలో దాగి ఉన్న సజనాత్మకశక్తిని వెలికితీయడానికి, శాస్త్రీయ,ఆలోచన,పరిశీలన, శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించడానికి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి సెన్స్ అధ్యాయాన్ని ప్రోత్సహించేందుకు చెకుముకి టాలెంట్ టెస్ట్ ఎంతో దోహదపడుతుందని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. శనివారం మహాముత్తారం మండల పరిధిలోని ఐదు పాఠశాలలోని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు 2024 లో భాగంగా ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మహముత్తారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది మండల స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో దొబ్బలపాడు మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో,కేజీబీవీ మహాముత్తారం విద్యార్థులు తెలుగు మీడియం లో ప్రథమ బహుమతులను అందుకున్నారు.వారికి స్థానిక ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు బహుమతి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిల్లలు శాస్త్రీయ వైఖరిని శాస్త్రీయ దక్పథం ను అలవర్చుకొని సమాజంలో ఉన్నటువంటి మూఢ నమ్మకాలను మూఢ విశ్వాసాలను నిర్మూలించే విధంగా పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు యల్ ప్రకాష్ ,జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ హెచ్ దేవ్సింగ్, మరియు వివిధ పాఠశాలల నుంచి వచ్చినటువంటి ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



మల్హర్‌రావు : మండల కేంద్రమైన తాడిచెర్లలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మండలస్థాయి ఇంగ్లీషు మీడియం చెక్ ముఖి పోటీలు నిర్వహించినట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్కా భాస్కర్ రావు తెలిపారు. ఈ పోటీల్లో మీనం నవ్య, పోలోజు వైష్ణవి,కోడిమ్యాల లాస్య ప్రథమ స్థానం సాధించి ఫిబ్రవరి 3న జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. అదేవిధంగా కస్తూరిబ్బా ఆశ్రమ పాఠశాలకు చెందిన ఎం హారిక,జె.శ్రీనిధి,ఎస్ సుస్మిత తెలుగు మీడియం విభాగంలో ప్రథమ స్థానం జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయినట్లుగా తెలిపారు.

మహదేవపూర్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలస్థాయి టాలెంట్ టెస్ట్ శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు ఈ టెస్ట్ లో ప్రభుత్వ పాఠశాల విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ అంబట్ పల్లి ప్రథమ స్థానం,జెడ్పిహెచ్ఎస్ మహాదేవపూర్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రైవేట్ పాఠశాల విభాగంలో గ్రీన్ ఉడ్ స్కూల్ ప్రథమ స్థానం, గుడ్ మార్నింగ్ గ్రామర్ స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలకు మహాదేవపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి. బుచ్చిరెడ్డి బహుమతులు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమ మండల కన్వీనర్ బి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మూఢనమ్మకాల్ని నిర్మూలించడంలో ప్రతీ సైన్స్ టీచర్ గట్టిగా కషి చేయాలన్నారు. జనరల్ సెక్రటరీ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ టెంపర్ పెంచడం సైన్స్ టీచర్ బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులైన రాజిరెడ్డి సర్,అశోక్ సర్,తిరుపతి రెడ్డి సర్, మధు సర్,రాజయ్య సర్, దేవేందర్ రెడ్డి,రాజునాయక్ సర్ , సర్,ప్రవీణ్ రెడ్డి సర్, అనిల్ కుమార్ సర్, సారంగపాణి సర్ ,భజన్ నాయక్ సర్ , పద్మ మేడం ,చీర్ల శ్రీనివాస్ సర్ , ముర్తున్ సర్ మరియు వివిధ పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంపీటీసీ

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

గణతంత్ర దినోత్సవ సందర్భంగా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కాళేశ్వరం ఎంపిటిసి రేవెల్లి మమత నాగరాజు బహుమతులు అందజేశారు మాజీ పాఠశాల వైస్ చైర్మన్ బందెల రాజేశ్వరి జ్ఞాపకార్థం వారి కుమారుడు బందెల బన్నీ (వెంకటేష్) సుమారు 200 బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు ఉదయం సాయంత్రం స్నాక్ అందించి మంచి మనసు చాటుకొని మళ్లీ 200 బహుమతులు అందజేయ్యడం అభినందనీయమని అన్నారు ఇంత చిన్న వయసులో సేవా భావం కలిగి ఉండడం సంతోషకరమని కొనియాడారు భవిష్యత్తులో మరింత సేవ చేయాలని కోరుకున్నారు విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యం దిశగా ప్రయాణం చేయాలని అన్నారు ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఎంజీఎం హైస్కూల్లో ...

మాదక ద్రవ్యాల నిరోధంపై అవగాహన

నవతెలంగాణ-గణపురం

గణపురం లోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ ఎంజీఎం హైస్కూల్ లో శనివారం ఎస్సై మచ్చ సాంబమూర్తి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎస్ఐ సాంబమూర్తి మాట్లాడుతూ పాఠశాల హైస్కూల్ విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం మరియు మొబైల్ వాడకం ఎక్కువైతే ఏర్పడే దుష్పరిణామాలు వివరిస్తూ విద్యార్థులకు ప్ల కార్డుల లతో చెల్పూరు గ్రామం అంతా ర్యాలీ నిర్వహించి పలు నినాదాలతో ప్రజల్లో, యువతలో మార్పు ప్రతిబింబించేలా ప్రదర్శన నిర్వహించారు. నేటి యువత మత్తును చిత్తు చేయాల్సిన అవసరం ఉందని మాదకద్రవ్యాల వినియోగం వల్ల నిండు నూరేళ్ల జీవితం బుగ్గి పాలు అవుతుందని కావున ప్రతి విద్యార్థి డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. ఇట్టి విషయం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నార్కోటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్ మరియు నార్కోటిక్ ఇన్వెస్టిగేషన్ సూపర్ విజన్ విభాగాల ద్వారా మత్తు పదార్థాల రవాణా, వినియోగం కట్టడికి కషి చేస్తుందని తెలిపారు . అనంతరం పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ ఎస్సై ని శాలువాతో సన్మానించి కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి ,గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుట్టమధు పరామర్శ

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్



ముత్తారం మండల కేంద్రంలో ఓ దినపత్రిక రిపోర్టర్ దేవర్నేని శ్రీదర్ తల్లి ప్రమీల ఇటీవల మరణించగా పెద్దపల్లి జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించారు.పుట్ట మధూకర్ వెంట స్థానిక రిపోర్టర్లు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్



మహాదేవపూర్ నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన కొట్టే ప్రసాద్ గారినీ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేసి వారినీ శాలువా తో సన్మానించినా లేతకారి రాజబాబు ఎస్సీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు, వారితో పాటు కాంగ్రెస్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
ఆదివారం | జనవరి 28, 2024 | www.navatelangana.com

గురువును కలిసిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండలంలోని జయ్యారం గ్రామంలోని బాల్యం నాటి గురువు పానుగంటి జగన్నాథ్ రెడ్డిని ఆయన నివాసంలో శనివారం ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆరోగ్యం పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. తను నేర్పిన విద్యాబుద్ధులను ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మధుర స్మృతులను కాసేపు నెమరు వేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థుల గదిలోకి వెళ్లి విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. మేము చదువుకున్న రోజుల్లో ఇలాంటి మౌలిక సౌకర్యాలు లేవన్నారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ.5 లక్షల రూపాయలు ఎమ్మెల్సీ నిధుల నుండి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. వెంటనే ఎస్టిమేషన్ పంపి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా సమ్మక్క సారలమ్మ గద్దె ప్రాంగణ నిర్మాణంలో మరో రూ.5 లక్షలు ఇస్తానని తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని ధ్యాన మందిరంలో డైరెక్టర్ పూసపాటి వెంకన్నను సన్మానించారు. వీరి వెంట మంగళంపల్లి కన్న, జెరిపోతుల వెంకన్న, బానోత్ రవికుమార్, వేణు,వైస్ఎంపీపీ మల్లన్న, వెంకన్న రామకృష్ణ, జయ్యారం గ్రామస్తులు కృష్ణారెడ్డి, ముత్తయ్య, ఉపాధ్యాయులు తేజోన్నత రెడ్డి, ఉపేందర్, ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.

అసంపూర్తిగా హైవే పనులు..?

- సంవత్సరాలు గడుస్తున్నా పట్టింపు లేదు..?
- మేడారం జాతర సమీపిస్తున్న పట్టించుకోని వైనం..?
- రెండు జిల్లాల సరిహద్దు వద్ద అసంపూర్తిగా బ్రిడ్జి నిర్మాణం..?
- కన్నెత్తి చూడని కాంట్రాక్టర్..?
- కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా పూర్తి అయ్యేనా..?

నవతెలంగాణ-గూడూరు





అదిజాతీయ రహదారి...సంవత్సరాలపాటు జాతీయ రహదారి పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వివరిస్తున్నారు. నేషనల్ హైవే 365 రోడ్డు నిర్మాణం జాప్యంపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ములుగు జిల్లా మల్లంపల్లి నుండి నకిరేకల్ వరకు నేషనల్ హైవే 365 రోడ్డు పనులు గతంలో దిలీప్ కన్స్ట్రక్షన్ నిర్మాణం చేపట్టి పూర్తి చేసింది. కానీ ఆ క్రమంలో నేషనల్ హైవే పనుల విస్తరణకు అటవీశాఖ అడ్డంకులు రావడంతో మహబూబాబాద్ జిల్లా జమాండ్లపల్లి గ్రామం నుండి గూడూరు మీదుగా వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేట వరకు 34 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. అట్టి రోడ్డు నిర్మాణానికి అటవీశాఖ క్లియరెన్స్ ఇవ్వడంతో సుమారు 154 కోట్లతో మళ్ళీ టెండర్లకు పిలిచారు. రోడ్డు నిర్మాణ పనులను హెచ్ఈఎస్ కంపెనీ కాంట్రాక్టు దక్కించుకుంది. ఆ తదుపరి సబ్ కాంట్రాక్టర్‌గా లహరి ఇన్ఫ్రాకన్స్ట్రక్షన్ పనులను 2019లో ప్రారంభించారు. నిబంధనల ప్రకారం సబ్ కాంట్రాక్టర్ నేటికీ పనులను పూర్తి చేయకపోవడంతో సుమారుగా 10 కిలోమీటర్ల మేరకు అసంపూర్తిగానే రోడ్డు నిర్మా ణ పనులు దర్శనమిస్తున్నాయి.

అస్తవ్యస్తంగా నిర్మాణ పనులు...

నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనుల్లో గుడూరు మండల కేంద్రంలో 50 పిట్ల రోడ్డు వెడల్పుగాను పలు భవనాలు కూల్చే ప్రక్రియలో రాజకీయ వర్గాల వల్ల నేటికీ అసంతృప్తిగా నిలిచాయి. ఏండ్లు గడుస్తున్నా మండల కేంద్రంలో పనులు పూర్తి కాకపోవడంతో మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇరువైపులా సైడ్ డ్రైనేజీ ఇష్టారాజ్యంగా నిర్మించారు. బిటి రోడ్డు కూడా అసంపూర్తిగా ఉంది. గూడూరు, భూపతిపేట గ్రామంలో కూడా సెంట్రల్ లైటింగ్ కోసం ఏర్పాటు చేసి అసంపూర్తిగా వదిలారు. పనులు పూర్తి స్థాయిలో నిలిచిపోయిన ఎవరు పట్టించుకోవడం లేదు.

రెండు జిల్లాల సరిహద్దుల్లో వంతెన నిర్మాణం జాప్యం...

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం భూపతిపేట, వరంగల్ జిల్లా ఖానాపురం మండలం వేపచెట్టు తండా సమీపంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం నిలిచిపోయింది. నిర్మాణం పూర్తయినట్లయితే వాహనదారులకు ఇక్కట్లు తప్పే అవకాశం ఉంది. బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్న మధ్యలోనే నిర్మాణం పనులు నిలిచిపోయాయి. బ్రిడ్జి నుండి నేరుగా వేపచెట్టు తండా వద్దకు రోడ్డు కోసం కంకర పోసినప్పటికీ ఏళ్ల తరబడి నిర్మాణ పనుల్లో జాప్యం వల్ల కంకరను దొరికినకాడికి దొంగలించికెళ్లారు.గ్రామంలో సమీప రైతులు రోడ్డు కోసంసేకరించిన భూమిలో చదును చేసుకొని పంటలువేసుకుంటున్నారు. నిత్యం నకిరేకల్ నుండి మల్లంపల్లి వరకు రద్దీగా ఉండే రోడ్డు మార్గంలో బ్రిడ్జి నిర్మాణం రోడ్డు పనులు పూర్తిగా కాకపోవడంతో నిత్యం రోడ్డు మార్గాన ప్రయాణించే వాహనదారులు ప్రయాణికులు తీవ్ర అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్... బోర్డు సూచికలు...

నేషనల్ హైవే నిబంధనలను కాంట్రాక్టర్ తుంగలో తొక్కారు. రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా జగన్ నాయకులగూడెం, దామరవంచ, మట్టేవాడ, ఉట్ల, మచ్చర్ల, బ్రాహ్మణపల్లి, గూడూరు ప్రధాన కూడలి, సీతానాగారం, వెంగంపేట, భూపతిపేట గ్రామాల వద్ద వెళ్లే ప్రధాన రహదారికి రోడ్లను తోడి అసంపూర్తిగా వదిలేశారు. దీంతో గ్రామాలలోకి వచ్చి పోయే వాహనాలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. నేషనల్ హైవే అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కనీసం పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి కావలసిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా నేషనల్‌హైవే అథారిటీ అధికారులు కాంట్రాక్టర్ పట్టించుకోని రోడ్లకు ఇరువైపులా నిబంధనలు ప్రకారం పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అసంపూర్తి రోడ్డు నిర్మాణం వల్ల ఎంతోమంది గాయాలపాలు కాగా రోడ్డు పనులు ప్రారంభమైనప్పటి నుండి పదిమందికి పైగా మృతి చెందారు. రోడ్డు నిర్మాణంపై గతంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకునే పాపాన పోలేదు. అసంపూర్తి రోడ్డు అసంపూర్తి నిర్మాణంపై అప్పటి మహబూబాబాద్ కలెక్టర్ గౌతమ్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పనులను ముమ్మరం చేశారు. అతను బదిలీపై వెళ్లిన తర్వాత ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి రోడ్డును పనులను పూర్తిచేసి గ్రామాల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తక్షణమే స్పందించి నేషనల్ హైవే రోడ్డు పనులను పూర్తి చేయాలని మండల ప్రజలు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

మేడారం జాతర సమీపిస్తున్న పట్టించుకునే వారే లేరు

మేడారం జాతర సమీపిస్తున్న వేళ జాతీయ రహదారిలో లక్షలాది వాహనాలు వెళ్లే అవకాశం ఉంది. అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని తక్షణమే పూర్తయ్యే విధంగా, అలాగే ప్రస్తుతం ఉన్న రోడ్డు మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.స్థానిక కాంగ్రెస్ నాయకులు చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిత్యం రోడ్డు మార్గాన వెళ్లే ప్రజాప్రతినిధులు అధికారులు ప్రత్యేక చొరవ చూపి వెంటనే రోడ్డు నిర్మాణ పనులను పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల మంత్రులు మంత్రి ధనసరి సీతక్క, మంత్రి కొండ సురేఖ, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్విత్ సింగ్ కుమార్, వరంగల్ జిల్లా కలెక్టర ప్రావీణ్య, నేషనల్ హైవే అధికారులు కాంట్రాక్టర్లతో మాట్లాడి చొరవ చూపి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

పనులు పూర్తి చేయాలి : నునావత్ రమేష్, గూడూరు సర్పంచ్



ఏళ్ల తరబడి గూడూరు మండలంలో అసంపూర్తిగా ఉన్న నేషనల్ హైవే రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలి. గూడూరు మండల కేంద్రంలో అసంపూర్తిగా వదిలివేయడం వల్ల వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సెంట్రల్ లైటింగ్ సిస్టం స్తంభాలు ఎత్తి వదిలేశారు. రోడ్డు నిర్మాణం కోసం తొలగించిన అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలు బస్టాండ్‌లోనే మగ్గుతున్నాయి. వెంటనే పనులు పూర్తిచేసి విగ్రహాలను పునర్ ప్రతిష్టించాలని సర్పంచ్ కోరుతున్నారు.

త్వరలో పనులు పూర్తి చేస్తాం : ఎన్‌హెచ్ డిఈ భగవాన్


త్వరలో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.. రోడ్డు పనుల జాప్యంపై నేషనల్ హైవే ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం.. అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను త్వరగా పనులు ప్రారంభించి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నాం.. రోడ్డు పనులు పూర్తి చేయాలని పలుమార్లు కాంట్రాక్టర్‌కు పలుమార్లు తెలియజేశాను త్వరలో పనులు ప్రారంభించి అసంపూర్తిగా ఉన్న రోడ్డు ను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మేడారం జాతరకు వచ్చిపోయే వాహనాలకు ఏలాంటి ఆటంకం కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఇటుక బట్టీలతో వాహనదారులకు ఇబ్బందులు

- ఇష్టారాజ్యంగా కలప, నల్ల రేగడి తరలింపు
- ఇటుక బట్టీలకు రైతుబంధు, ఉచిత విద్యుత్
- ప్రభుత్వ నిధులు మింగేస్తున్న నిర్వాహకులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్





మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్ డివిజన్లో ఇటుక బట్టీల నిర్వహణ పర్యావరణం పై పెను ప్రభావం చూపుతోంది. మండలంలోని మడిపల్లి గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. మహబూబాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకొని ఇటుక బట్టిని ఏర్పాటు చేశారు. వీటి నుంచి వచ్చే దుమ్ము, ధూళితో మనిషి ఊపిరితిత్తులపై ప్రభావం పడుతుంది. ఈ ప్రాంతంలో ఇటుక బట్టి నిర్వహణ నిమిత్తం యథేచ్ఛగా కలపను నరికి వినియోగిస్తున్నారు. చెరువుల్లోని నల్ల మట్టిని కొల్లగొట్టేస్తున్నారు.ఇంత జరుగుతున్నా అధికారులు ఈవైపు కన్నెత్తి కూడా చూడకపోవడం పై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్లలో ఇటుక త్వరగా తరలించవచ్చనే ఉద్దేశంతో రోడ్డు పక్కనే ఇటుక బట్టి ఏర్పాటు చేశారు. ఇలా ప్రధాన రోడ్డు పక్కనే ఏర్పాటు చేసిన ఇటుక బట్టీ నుంచి దుమ్ము, ధూళి గాలిలో వ్యాపించి రోడ్లపై వెళ్లే వాహనదారులకు అసౌకర్యంగా మారుతుంది. ఇటుక బట్టి నుంచి వెలువడే దుమ్ము, ధూళి పొగ గాలిలో వ్యాపించి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. నిబంధనల ప్రకారం ప్రధాన రహదారికి 800 మీటర్ల దూరంలో ఇటుక బట్టి పెట్టాల్సి ఉన్నా, రెండు ఇటుక బట్టీలకు మధ్య దూరం కిలోమీటర్ ఉండాల్సి ఉన్నా వాటిని ఉల్లంఘిస్తున్నారు.

కలప అక్రమ రవాణా....

బట్టీలో ఇటుకను కాల్చడానికి పెద్ద ఎత్తున కలప అవసరం. బొగ్గు ధరలు ఎక్కువగా ఉండటంతో మడిపల్లి గ్రామ ఇటుక బట్టి నిర్వాహకులు కలపపైనే ఆధారపడుతున్నారు. నిర్వాహకులు అక్రమంగా కలపను బట్టీలకు తరలిస్తున్నారు. కూలీల ద్వారా చెట్లను నరికి వేస్తున్నారు.

చెరువుల్లో నల్ల మట్టి తరలిస్తూ....

ఇటుకల తయారీకి చెరువులో ఉండే నల్ల మట్టి కీలకం. వాస్తవానికి ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించి ఆ మట్టిని తరలించాలి. ఈ నిబంధన మడిపల్లి గ్రామ ఇటుక బట్టీలో అమలు కావడం లేదు. వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతూ చెరువులు, వాగులు, ప్రభుత్వ స్థలాల నుంచి ఇటుకలకు అవసరమైన మట్టిని సేకరిస్తున్నారు. ప్రభుత్వానికి ఎలాంటి రాయాల్టీ చెల్లించడం లేదు. నిబంధనల ప్రకారం ఒక క్యూబిక్ మీటర్ మట్టిని తవ్వితే రాయాల్టీ కింద రూ. 42 చెల్లించాల్సి ఉంటుంది. లక్ష ఇటుకలు తయారు చేస్తే రూ. 6వేల వరకు చెల్లించాల్సి ఉంటుంది. మడిపల్లి గ్రామ శివారులో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇటుక బట్టీల వ్యాపారంపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

ప్రభుత్వ పాఠశాలకు వైర్‌లెస్ మైక్‌సెట్ వితరణ

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల కు శనివారం అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారు పాఠశాలకు వైర్లెస్ మైక్ సెట్ ను బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కతీజుల్ ఖుబ్ర అధ్యక్షతన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతి, మండల నోడల్ ఆఫీసర్ జి లింగారెడ్డి హాజరై మాట్లాడారు. ఈ పాఠశాలలో పనిచేసిన హెచ్ఎం ఆర్. చంద్రమౌళి మైక్‌సెట్ బహుకరణలో కీలకంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రమేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ గవర్నర్ లింగమూర్తి, డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి మహంకాళి రామస్వామి, మండల ప్రధాన కార్యదర్శి కందగట్ల రమేష్, ఉపాధ్యాయులు,విధ్యార్థులు పాల్గొన్నారు.

విధుల్లో అంకితభావం చూపిన ఉపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని మనుగొండ ఎంపీఎస్‌లో 12 ఏళ్లుగా ఎస్‌జీటీగా పనిచేస్తున్న ఎం.కనకస్వామి ఒక రోజు సెలవు పెట్టకుండా వత్తి పట్ల తనకున్న అంకిత భావంతో విధులు నిర్వహిస్తుండడంతో జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డితో నేతాజి సర్వీస్ టీమ్ పాఠశాలకు వెళ్లి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మన పల్లి శ్రీనివాస్,నాయకులు కొమ్ము శ్రీకాంత్,సాయిలి ప్రభాకర్, కందికొండ రాజు,రాజు,క్రాంతి,పాఠశాల హెడ్ మాస్టర్ ప్రసాద్,ఉపాధ్యాయులు, నేతాజి సర్వీస్ టీమ్ అధ్యక్షులు మొగసాని శంకర్, బరుపటి అనిల్, మండ సాయి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'దశ-దిశ' రాష్ట్ర సదస్సు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేయూ ఎస్‌డీఎల్‌సీఈ నూతన సెమినార్ హాల్ లో ఆదివారం విభాగం అధిపతి, రాష్ట్ర పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంఘని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ పునర్నిర్మాణం దశా దిశా రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ పీఎల్.విశ్వేశ్వర రావు, ప్రొఫెసర్ కె వెంకట్ నారాయణ, డాక్టర్ కె రాజారామ్ ఇప్పు, డాక్టర్ డోలి సత్యనారాయణ సదస్సుకు హాజరవుతున్నారని అంబేద్కర్,పూలే ఆలోచనపరులు, విద్యావంతులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని డాక్టర్ సంగని మల్లేశ్వర్ కోరారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండ లో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం శనివారం వరంగల్ వాస్తవ్యులు తేనె సుష్మ-రతీష్ దంపతులు తమ వంతు విరాళం రూ.1,00,116లు సర్పంచ్ అమడగాని రాజు యాదవ్‌కు అందజేశారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ జనగం వెంకటేశ్వర్లు సతీమణి శనివారం మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వేకటేశ్వర్లుకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతిమ యాత్రలో కూసం రామచందర్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, సొసైటీ డైరెక్టర్ జూలపెల్లి గంగాధర్‌రావు, పిన్నింటి సునీల్‌రావు, చిరుకొండ వెంకన్న, బోట్ల వీరస్వామి, కందికట్ల అనిల్, చనమాల నరసయ్య, మనోజ్ రావు, కంటెం సుధాకర్, వంగసాయికృష్ణ, రావుల రాజు, మండ రవి, జగన్, పోకల శంకర్, గుగులోత్ భాస్కర్, జూలపల్లి సురేందర్ రావు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



నవతెలంగాణ-పర్వతగిరి

క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆయురారోగ్యాలు లభిస్తాయని జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ సర్వర్,స్థానిక సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు, బాల్ బ్యాడ్మింటన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వీరన్న లు అన్నారు. మండలంలోని దౌలత్ నగర్ పాఠశాలలో శనివారం క్రీడలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిండి కొమురయ్య, బండి వెంకటేశ్వర్లు, దొనికి కొమురయ్య, పల్లకొండ సురేందర్, పిండి మల్లికార్జున్, పిండి వెంకన్న, వద్దిరాజు, పల్లకొండ రమేష్‌లు పాల్గొన్నారు.

29న జపాన్‌లో నర్సింగ్ ఉద్యోగాలకు స్క్రీనింగ్ టెస్ట్

నవతెలంగాణ-సుబేదారి

ఈనెల29న జపాన్‌లో నర్సింగ్ ఉద్యోగాలకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. మల్లయ్య తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ టామ్‌కామ్, తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ ,కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ, జపాన్లో స్పెసిఫైడ్ స్కిల్డ్ వర్కర్స్ జపాన్ ప్రభుత్వ పథకం కింద పనిచేసేందుకు అర్హత కలిగిన నర్సింగ్ సిబ్బందికి శిక్షణ,నియామకం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆయన తెలిపారు. టామ్ కామ్ జపాన్ లోని ప్రసిద్ధ ఆసుపత్రులలో 1వ, 2వ బ్యాచ్ కు చెందిన 31 మంది నర్సులను విజయవంతంగా పంపించడం జరిగిందన్నారు.3వ బ్యాచ్ నుప్రారంభిస్తోంది తదుపరి బ్యాచ్‌ల అభ్యర్థుల ఎంపిక కోసం ఈ నెల29న హైదరాబాద్ శివమ్‌రోడ్, విద్యానగర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్‌లో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహిస్తోందని తెలిపారు. తాజాగా బీఎస్సీ 22-30 సంవత్సరాల వయస్సు గల నమోదిత కళాశాలల నుండి నర్సింగ్ గ్రాడ్యుయేట్లు / జీఎన్ఎం డిప్లొమా హెూల్డర్లు ఈ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ముందస్తు పని అనుభవం అవసరం లేదని తెలిపారు. జపనీస్ భాషపై రెసిడెన్షియల్ శిక్షణ, జపాన్‌లో పనిచేయడానికి అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ లో అందించబడతాయి. విజయవంతంగా ప్లేస్మెంట్ పొందిన అభ్యర్థులు నెలకు 1.50 నుండి 1.80 లక్షల వరకు సంపాదించవచ్చు అని తెలిపారు. మరింత సమాచారం కోసం ఫోన్ నంబర్లకు 8919047600, 6302292450, 9573945684 సంప్రదించాలని డిఈఓ కోరారు.

హెచ్ఎం డాక్టర్ గోపు మాథ్యూస్ రెడ్డికి అవార్డు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ఏ గ్రూప్ ఆఫ్ కాంటెంపరరి ఆర్టిస్ట్, ఇంటలెక్చువల్ కలరింగ్ కాంపిటీషన్ వారు నిర్వహించిన అవంతిక డ్రాయింగ్ కాంపిటీషన్లో సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో విజేతలుగా నిలిచారు. ఢిల్లీలోని హిందీ భవన్లో జరిగిన కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డాక్టర్ గోపుమాత్యూస్‌రెడ్డికి రాష్ట్రీయ అమత్ మహోత్సవ అవార్డును మంత్రి లక్ష్మీ నారాయణ చౌదరి అందజేశారు. ఈ సందర్భంగా మత్యూస్ రెడ్డికి టీచింగ్ స్టాఫ్ నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట పట్టణం 62వ డివిజన్ పరిధిలోని సోమిడీ ఎస్సీ కాలనీ కమిటీ హాల్ వద్ద 5 లక్షల జనరల్ ఫండ్ నిధులతో కాలనీ కమిటీ హాల్ కాంపౌండ్, సిసి రోడ్, ప్యాచ్ వర్క్ అభివద్ధి పనులకు శనివారం కార్పొరేటర్ రవీందర్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో త్వరలో నూతన ఎలక్ట్రికల్ స్తంభాలు ఏర్పాటు చేస్తామని ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మెరుగు రాజయ్యయాదవ్, డాక్టర్ శ్రావణ్, దాడబోయిన వీరస్వామి, మాచర్ల జయకర్, నీల, బండారి సురేందర్, రవికుమార్, స్వామి, మల్లేష్, కుమారస్వామి, సాంబరాజు, నాగరాజు, ప్రసన్న లత, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏకశిల పాఠశాలల వార్షికోత్సవ వేడుకలు





- **విద్యార్థులందరూ విశ్వ విజేతలుగా ఎదగాలి**
- **జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా**

నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులందరు విశ్వవిజేతలుగా ఎదగాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మండలంలోని పెంబర్తి క్రాసు రోడ్డు ఏకశిల టెక్నో స్కూల్‌లో శనివారం ఏకశిల గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవ వేడుక లు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏకశిల విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ గౌ రు తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ వేడుకలలో హనుమకొండ అడి షనల్ జిల్లా కలెక్టర్ రాధికగుప్తా, జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ ఎం డీ.అబ్దుల్‌హై, సినీయాక్టర్, వక్త కెవి.ప్రదీప్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వ ళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ప్రతివిద్యార్థి విశ్వవిజేతగా ఎదగాలన్నారు. మారు తున్న ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ గమ్యాన్ని ముందే నిర్దేశించుకుని దానికి అనుగుణంగా కష్టపడుతూ క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే తాను ఏరంగంలో ఉన్నా కూడా ఆరంగంలో గొప్పవ్యక్తిగా తయారవుతారని తెలిపారు. ప్రతి ఒక్కరు తాను ఉన్నత స్థానాన్ని చేరి, తను నలుగురికి ఉపాధిని కల్పించేస్థాయికి ఎదిగినప్పుడే నిజమైన పౌరులుగా కీర్తించబడతారని అన్నారు. విద్యార్థులు తాము ఎంచుకున్న రంగంలో విశ్వసనీయతను కలిగి ఉండాలని అప్పుడే ఏ రంగంలోనైనా ఉన్నతస్థాయికి చేరు కుంటారని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎండి.అబ్దుల్ హై మాట్లా డుతూ దేశాభివద్ధిలో తరగతి గది యొక్క పాత్ర ప్రధానమైదని, ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను సక్రమమైన రీతిలో క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దాల న్నారు. విద్యార్థులు కూడా తమ తమ తల్లిదండ్రులు కన్న కలలను సహకారం చేయడానికి పట్టుదలతో కృషితో ముందుకెళ్లాలని తెలిపారు. విద్యార్థులకు చదువు తోపాటు సాంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం విద్యాసంస్థల మీద ఉందన్నారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులు కావడానికి ఏకశిలా విద్యాసంస్థలు పాటించే ప్రమాణాలను కొనియాడారు. ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మా విద్యార్థులకు విలువలతో కూడా విద్యను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థిలో ఉన్నటువంటి నిగూఢమైన నైపుణ్యాన్ని వెలికి తీయడానికి మా ఉపాధ్యాయ బృందం ఎల్లవేళల కృషి చేస్తుందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తును ఎంతో నమ్మకంతో మా ఏకశిల విద్య సంస్థలో ఉంచారని వారి నమ్మకాన్ని, ఆశలను, ఆశయాలను నెరవేర్చుటలో మా ఏకశిలా యాజమాన్యం వెనకడుగు వేయదని స్పష్టం చేశారు. పదవ తరగతిలో జీపీఏ 10/10 సాధించిన, సీబీఎస్ఈలో 485పైగా సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మా ఏకశిలా జూనియర్ కళాశాలలో ఉచిత విద్యను ఇస్తామని ప్రకటించారు. సినీ యాక్టర్, వక్త కెవి. ప్రదీప్ మాట్లాడుతూ ప్రతివిద్యార్థి ఆలోచన విధానంలో మార్పు రావాలన్నా రు. అందరిలాగా కొత్తగా సజనాత్మకతతో ఆలోచించాలని తెలిపారు. విద్యార్థులు తమ పాఠశాల జీవితం నుండే తాను ఏరంగంలో ఉన్న ఆ రంగంలో తనకు ఒక గుర్తింపు ఉండేటట్లుగా కృషిచేయాలని తెలిపారు. ఈ పోటీ ప్రపంచంలో మనం ఎవరిని తక్కువ చేయలేమని అందరూ తమకు సమవుజ్జీలుగానే ఉంటారని ఎట్టి పరిస్థితుల్లో తాము ఎంచుకున్న గమ్యాన్ని చేరుకునే వరకు అలసత్వాన్ని ప్రద ర్శించరాదని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. పలు సాంస్కృతి క కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్లు గౌరు రాజిరెడ్డి, బేతి కొండల్‌రెడ్డి, గౌరు సువిజతిరుపతిరెడ్డి, ముచ్చ జితేందర్ రెడ్డి, విద్యాసంస్థల ప్రధానోప్యాయులు చిడురాల దినేష్ రెడ్డి, బేతి శైలజ రెడ్డి, ముచ్చ స్వప్నరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సిద్ధి వినాయక అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ కుమార్ పల్లి మార్కెట్ దగ్గర 6వ డివిజన్ లో సిద్ధి వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ మిర్యాల్కార్ దేవేందర్ ఆధ్వర్యంలో నేడు డైమండ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి- నాయిని నీలిమా రెడ్డి దంపతులు హాజరై నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండల కేంద్రం భీమదేవరపల్లి ఉన్నత పాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్ట్ శనివారం జరిగింది మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలలకు చెందిన 21 మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్ కు హాజరయ్యారు టెస్టులో గట్ల నర్సింగాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన బి వర్షిత ఎనిమిదవ తరగతి ఎస్ అశ్విత 9వ తరగతి బి.సజన పదవ తరగతి విద్యార్థినీలు ప్రథమ స్థానంలో నిలిచినట్లు హెచ్ఎం పీ.శ్రీకాంత్ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేవీవీ ప్రతినిధులు ఎ.సంపత్, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



నవతెలంగాణ-సుబేదారి

సమాజంలోని నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హనుమకొండ జిల్లా ఎక్సైజ్ సూపరిటెండెంట్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో ఎక్సైజ్ సూపరిటెండెంట్ కార్యాలయంలో డివైఎఫ్ఐ క్యాలెండర్ ను ఆయన చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యువత లక్ష్యసాధన వైపు పయనించాలని, తల్లిదండ్రులు వారి మీద పెట్టుకున్న ఆశయం కోసం పనిచేయాలన్నారు. ప్రస్తుత సమాజంలో యువత వ్యసనాలకు అలవాటు పడి జీవితంలో సాధించాల్సిన దానిమీద దష్టి కోల్పోతున్నారన్నారు. మద్యం మత్తుకు గంజాయికి, డ్రగ్స్ అలవాటు పడి జీవితం కోల్పోతున్నారని, చిన్న వయసులోనే ప్రాణాలు సైతం కోల్పోతున్నారన్నారు. చిన్న వయసులోనే గంజాయి డ్రగ్స్ కు అలవాటు పడి, ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారన్నారని వాటికి వ్యతిరేకంగా నేటి యువత పోరాటం చేయాలన్నారు.సమాజంలోని అన్యాయం, అవినీతిని ఎదిరించడంలో అగ్ర భాగాన ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, కార్యదర్శి డి.తిరుపతి, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, జిల్లా నాయకులు సముద్రాల అనిల్, శివరాత్రి కరుణాకర్, సతీష్, కుమార్ అశోక్ లు పాల్గొన్నారు.

వైద్యుల సూచన మేరకే జీవాలకు మందులు వాడాలి

నవతెలంగాణ-శాయంపేట

గొర్ల కాపరుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని మధ్య దళారులు జీవాల వైద్యానికి డబ్బులు తీసుకొని మందులు పంపిణీ చేస్తున్నారని, పశువైద్యాధికారుల సూచనల మేరకే జీవాలకు మందులు వాడాలని పశువైద్యాధికారి డాక్టర్ సునీల్ అన్నారు. మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో శనివారం జీఎంపీఎస్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను డాక్టర్ సునీల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు సీజన్ వారీగా వస్తున్న వివిధ రోగాలకు ప్రభుత్వం నుండి ఉచితంగా పంపిణీ చేస్తున్న మందులను ఉపయోగించుకోవాలని అన్నారు. గొర్రెలమేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ లో వారికి ఉపయోగపడే జీవోలు ముద్రించడం అభినందించదగ్గ విషయమనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ మండల నాయకులు కడారి నర్సయ్య, గడ్డి రవి, కట్టయ్య, ఐలయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రతీ వాకర్ నిత్యం వ్యాయామం చేస్తూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలనీ వాకర్ ఇంటర్నేషనల్ 303 చీఫ్ కోఆర్డినేటర్ దేశిమి లక్ష్మీనారాయణ అన్నారు. వాకర్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ సమావేశం హన్మకొండ బస్ స్టాండ్ సమీపంలోని ఆదర్శ లా కాలేజీలోశుక్రవారం రాత్రి జరిగింది. గవర్నర్ పచిమాట్ల ఎల్లాగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆరోగ్యమే మహాభాగ్యము అని ప్రతీ ఒక్కరూ నిత్యం గంట సేపు వ్యాయామం చేయాలన్నారు. ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ప్రశాంత జీవనం సాగించాలన్నారు. ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకుని సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ఇప్పటికే సుమారు రెండు వందల వాకర్ అసోసియేషన్ సంఘాలు ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్‌కు అనుభందంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్, వాకర్ ఇంటర్నేషనల్ 303 పాస్ట్ రీజినల్ చైర్ పర్సన్ తడక కుమార్, మాజీ గవర్నర్ జంగా గోపాల్ రెడ్డి, పాస్ట్ గవర్నర్ చింతం సారంగపాణి, ఎలక్ట్ గవర్నర్ కురాకుల భారతీ, కోశాధికారి రాజు, వివిధ వాకర్ సంఘాల నాయకులు ఆకుతోట రమేష్, మారపల్లి రాంచంద్రారెడ్డి, ఆరెల్లి వెంకటస్వామి, కోడెల మురళి, దాసరి వేణుగోపాల్, పావుశెట్టి శ్రీధర్, మర్యాల యాది రెడ్డి, కామిడి సతీష్‌రెడ్డి, సార్ల రమేష్, కల్లు వెంకటేశ్వర్లు, గోలి కిషన్‌రెడ్డి, జక్కుల శంకర్, ధగ్గుల శంకర్ తదితరులు పాలొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు బ్యాండ్ బహూకరణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 1వ డివిజన్ వంగపహాడ్ ప్రభుత్వ పాఠశాలకు డివిజన్ కార్పొరేటర్ రవినాయక్ తన స్వంత ఖర్చులతో బ్యాండ్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ కలిగి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఉన్నతంగా రాణించాలన్నారు. ప్రభుత్వం నుంచి సర్కారు బడికి కావాల్సిన నిధులను మంజూరి చేయించి విద్యార్థులకు మౌళిక వసతులను కల్పించేందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాడురి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు దోమ కుమార్, దేవయ్య, దోమ మురళి, నర్మెట సునీల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ సునితకు సన్మానం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని హసన్‌పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునిత సేవలను ప్రభుత్వం గుర్తించి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డుకు ఎంపికై కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి వాసవి క్లబ్ ప్రతినిధులు చకిలం రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో శనివారం ప్రిన్సిపాల్ సునితను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కార్యదర్శి చిదర పురవర్ధన్, కోశాధికారి నాగమల్ల మాధవశంకర్, జడ్‌సీ చిదర కరంచంద్, ఆర్‌ఎస్ అప్పని శంకర్, మాజీ జిల్లా అధ్యక్షుడు గౌరిశెట్టి క్రిష్ణమూర్తి, వెలగందల భీష్మనాథంతో పాటు కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

సుమతిరెడ్డిలో ప్రాజెక్టు ఎక్స్‌పో

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని అనంత సాగర్ సుమతిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు ఎక్స్‌పో కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీరెడ్డి ప్రాజెక్టు ఎక్స్‌పోను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో గల వివిద సమస్యలకు రియల్ టైం ప్రాజెక్టులతో సులువైన విధానంలో పరిష్కార మార్గాలకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి సమాజానికి సంబంధించిన రియల్‌టైం ప్రాజెక్టు కోసం పరిశోధన, పరిష్కారాల అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు.

ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి డాక్టర్ ఇ.సుదర్శన్, కోఆర్డినేటర్ ఎం.రంజిత్‌కుమార్, డాక్టర్ కె.మహెందర్‌శర్మ డాక్టర్ ఎం.శ్రీవాణి, ఏవో వేణుగోపాలస్వామి, అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఎలక్ట్రిషన్ డే వేడుకలు

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట ప్రైవేట్ ఎలెక్ట్రిషియన్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల జక్సన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎలక్ట్రీషియన్ డే సందర్భంగా కాజీపేట్ చౌరస్తా నుండి డీజిల్ కాలనీ వరకు శనివారం బైక్ ర్యాలీ నిర్వహించగా ముఖ్యఅతిథిగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సిరిల్ లారెన్స్ హాజరై ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఎలక్ట్రీషియన్ జండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శేషాద్రి, భాస్కర్, కుమార్, సురేష్ కుమార్, రిజువాన్, గోపి, స్వామి, లింగస్వామి, మహమూద్, మీరాషేక్, ప్రసాద్, రవికుమార్, మోసెస్, రహీం, నాగరాజు, అమర్నాథ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏఈఓ రజాకు సన్మానం

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని ప్రగతి సింగారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి అహ్మద్ రజా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఈఏవోగా అవార్డును అందుకోవడంతో శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏఈఓ రజాను మండల వ్యవసాయ అధికారి కే.గంగా జమున పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అర్చన, రాకేష్, శివ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన బాసాని సుభద్ర అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. అతని కుమారుడు నాగరాజుతో పాటు 1997-98 లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు శనివారం సందర్శించి ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి చారు. క్వింటాల్ బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రంగు వినోద్ కుమార్, బాసాని బాలకష్ణ, శశికాంత్, వెంకటేశ్వర్లు, నవీన్, పైడిమల్ల వేణు, బూర రాజశేఖర్, బత్తుల రవి, మారేపల్లి ప్రవీణ్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-సుబేదారి

భవన నిర్మాణ రంగాల కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గిన్నారపు మహేందర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం సభ్యత్వ రూపంలో వస్తున్న వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ భవనాలు పై వస్తున్న 1శాతం సేస్సు వేల కోట్ల రూపాయలను మా కార్మిక సక్షేమం కోసం ఖర్చుపెట్టకుండ వేల కోట్ల రూపాయల ను దుర్విని యోగం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌ఆర్‌కేఎస్ రాష్ట్ర ఉద్యక్షులు బస్కె దశరథం, రాష్ట్ర కార్యదర్శి గిన్నారపు మహేందర్, ప్రచార కార్యదర్శి నల్ల స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు గిన్నారపు రవి, ఆరురి అఖిల్, టి.ప్రదీప్, బి.ఏలియా పాల్గొన్నారు.

కోదండరాంకు ఎమ్మెల్సీ ప్రజా ఉద్యమాలకు గౌరవం

నవతెలంగాణ-నయీంనగర్



విప్లవోద్యమాల నుండి మొదలుకొని, హక్కుల సంఘాలు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా తెలంగాణలో కెసిఆర్ దుష్టపాలన అంతం కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రొఫెసర్ కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ఉద్యమాలను గౌరవించినట్లని ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో గవర్నర్ కోటాలో కోదండరామ్ కు ఎమ్మెల్సీ పదవి లభించిన సందర్భంగా శనివారం హైదరాబాద్ లోని కోదండరామ్ నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. ఉద్యమ నాయకులకు పదవులు ఇచ్చి గౌరవిస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడంలో కూడా అంతే శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో గడచిన పదేళ్లలో ఎంతో అణచివేతకు జరిగిందని, ఉద్యమకారులను తీవ్రంగా అణచివేసి, ఉద్యమ ఆకాంక్షలను తుంగలో తొక్కారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మహమ్మద్ మహమూద్, కూనూరు రంజిత్ గౌడ్, కంకటి సాగర్ లు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-పర్వతగిరి

నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నేడు సి ఎస్ ఆర్ గార్డెన్‌లో జరుగనున్న నేపథ్యంలో మండలం లోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులురంగు కుమార్,ఎర్రబెల్లి వెంకటేశ్వర్ రావు తెలిపారు.